కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 21 జనవరి 2026 16 పేజీలు



పురపాలక ఎన్నికల నిర్వహణకు

# సంసిద్ధంగా ఉండాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని .. ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్




2లో



# హోరా హోరీకి సిద్ధం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ కరీం నగర్ నగరంలో రాజకీయ రణరంగం మొదలైంది.... నేడు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉండడంతో ప్రధాన పార్టీల నాయకులు, రెబల్ అభ్యర్థులు,స్వతంత్ర అభ్యర్థులు వారి, వారి వ్యూహాలకు పదును పెడుతన్నట్లు సమాచారం.. మారిన డివిజన్లు, ఎక్కడికక్కడే నేటికి ఉన్నటువంటి అభ్యంతరాలు..ఎవరికి తెలియని డివిజన్లకు సంబంధం లేని ఓట్లు ఎవరికి లాభమో, ఎవరికి నష్టమో అనేది ఎన్నికల ఫలితాల అనంతరం తెలుస్తుందనే చెప్పుకోవచ్చు.

16లో

పాత,కొత్తల కలయికలు

మారనున్న సమీకరణలు

గెలుపు గుర్రలకై వేట

వారసులు రంగంలోకి..?

అభ్యంతరాలు తీరేనా...?

# బల్దియాపై నేతల గురి...

- బలమైన అభ్యర్థుల కోసం కొనసాగుతున్న అన్వేషణ -
ముఖ్యులకు పార్టీల పచ్చజెండా

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : మున్సిపల్ ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎలాగైనా మున్సిపాలిటీలను దక్కించుకోవా లనే లక్ష్యంతో పార్టీల నేతలున్నారు. ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను ఈ సారి కైవసం చేసుకుని బల్దియాలపై జెండాలను ఎగురవేయాలని వ్యూహాలు రచిస్తున్నాయి. చైర్‌పర్సన్ పదవులను పొందాలని అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటున్నాయి. ఎన్నికల బరిలో ప్రజల్లో బలమైన అభ్యర్థులను దించడంపైనే అన్ని పార్టీలు దృష్టి సారించాయి.

2లో



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తర్వాత పోలీస్ శాఖలో పాలక ప్రభుత్వాలు, పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ శాఖ మీద గతంలో ఉన్న మచ్చలు మాన్పుకోవడానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని తీసుకువచ్చి పల్లెల నుండి పట్టణాల దాకా అన్ని వర్గాల ప్రజలతో మామేకమవుతూ ఇప్పుడిప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తున్న తరుణంలో ఓ పోలీస్ అధికారి మరో ప్రభుత్వ ఉద్యోగిని ఆ పోలీస్ అధికారికి సంబంధం లేని అంశం పై ఫోన్ చేసి ఏయ్... ఏమాను కుంటున్నావు... నీ ఉద్యోగం పీకేపిస్తా... స్టేషన్ కు రా నీ బట్టలు విడిపిస్తానంటూ ఆ అధికారి ఒక గ్రామపంచాయతీ సెక్రటరీకి ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేసిన సంఘటన... ఆయన ఫోన్ లో మాట్లాడిన సంభాషణ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు తూట్లు

2లో

ఏయ్... ఉద్యోగం పీకేపిస్తా...

స్టేషన్‌కు రా... బట్టలు విడిపిస్తా...

జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఓ అధికారి నిర్వాకం..!!

సోషల్ మీడియాలో సంభాషణ వైరల్....

# బలహీనవర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు

ప్రభుత్వ ఆసుపత్రులు రోగులు సద్వినియోగం చేసుకోవాలి

వైద్యులు చికిత్సలలో నిర్లక్ష్యం వహించవద్దు

ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమాం

రూ. 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన, క్రిటికల్ కేర్ భవనం ప్రారంభోత్సవం

పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

# బలహీనవర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రులు ఏర్పాటు

ప్రభుత్వ ఆసుపత్రులు రోగులు సద్వినియోగం చేసుకోవాలి

వైద్యులు చికిత్సలలో నిర్లక్ష్యం వహించవద్దు

ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమాం

**రూ. 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన, క్రిటికల్ కేర్ భవనం ప్రారంభోత్సవం**

పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రంలో వైద్యరంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రోగులు ప్రభుత్వ ఆస్పత్రులను సద్వినియోగం చేసుకోవాలని, అలాగే జగిత్యాల జిల్లాలో అందుబాటులోకి రానున్న అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు. మెడికల్ కళాశాల, క్రిటికల్ కేర్ యూనిట్, మెడిసిన్ స్టోర్, 450 పడకల ఆస్పత్రి ఏర్పాటుతో మెడికల్ హబ్ గా మారనుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రూ. 235 కోట్లతో నిర్మించనున్న 450 పడకల ఆస్పత్రి భవనాలకు జెడ్ క్రిటికల్ కేర్ భవనాన్ని మంగళవారం ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మాతా, శిశు ఆరోగ్య కేంద్రం, మెడికల్ కళాశాల దగ్గర రూ. 235 కోట్లతో 450 పడకల ఆస్పత్రిని నిర్మించుకోబోతున్నామని అన్నారు. అలాగే రూ. 23.5 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్, రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ మెడిసిన్ స్టోర్లను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా ప్రజలతో పాటు చుట్టు పక్క జిల్లాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి క్రిటికల్ కేర్ ఏర్పాటుతో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. క్రిటికల్ కేర్, నూతన ఆస్పత్రి జిల్లాలోని 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో జిల్లా కేంద్రంలో విద్య, వైద్యానికి అత్యధిక నిధులు మంజూరయ్యాయని తెలిపారు. క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభంతో డయాలసిస్, అత్యవసర ప్రసూతి శస్త్ర చికిత్సలు, మూడు ఆపరే షన్ థియేటర్లు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, జగిత్యాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో జగిత్యాల జిల్లాకు ప్రత్యేక మెడికల్ బిల్లు పెట్టేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. జిల్లా వైద్యశాలకు కావాల్సిన పరికరాలు, బడ్జెట్ పరంగా అన్నివిధాలా జిల్లా మంత్రి గా కృషి చేస్తానని తెలిపారు. అన్నిరకాల వసతులు డాక్టర్లకు కావాల్సిన సౌకర్యాలు, ఫ్యాకల్టీ పరంగా, పరికరాల పరంగా, అన్నిరకాల సదుపాయాల గురించి రేపు రానున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. జిల్లాలోని ప్రయివేట్




హాస్పిటల్స్ కు ధీటుగా మన జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో అన్నిరకాల వసతులు, పరికరాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారు. ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం వైద్యులకి మాత్రమే ఉన్నదని జిల్లా ప్రాంత ప్రజలకు గొప్ప వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. జిల్లాలోని పేద ప్రజలకు ఆర్థికంగా వెనుకబడిన వారికి జగిత్యాల ప్రాంతంలో క్రిటికల్ కేర్ హాస్పిటల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆక్సిజన్ వెంటిలేటర్ ఇతర సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా అభివృద్ధికి వందల కోట్ల నిధుల మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి, మంత్రులకు జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూనాలుగు వైపుల రహదారి తో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 450పడకల ఆసుపత్రి జగిత్యాల లో నిర్మాణం మరియు క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభోత్సవం చేయటం జరిగిందని అన్నారు. తద్వారా రోడ్డు ప్రమాద,అత్యవసర ప్రసూతి బాధితులకు చాలా ఉపయోగం అని తెలిపారు. ఎన్ ఎం సి గైడ్ లైన్ ప్రకారం మెడికల్ కాలేజీ కి150 పడకల ఆసుపత్రి ఉండాలని అన్నారు. 150పడకల ఆసుపత్రి ఉండడం తో 450 పడకల ఆసుపత్రి జగిత్యాల కు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి మంత్రులు కృషితో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చొరవతో 40కోట్ల నిధులు మంజూరు తో మెడికల్ కాలేజీ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయని తెలిపారు. మెడికల్ కళాశాల కు అవసరమైన వైద్యులు నర్సింగ్ స్టాఫ్ కు ప్రభుత్వం ద్వారా గతంలోనే అనుమతులు పొందడం జరిగిందని తెలిపారు. గుండె నరాలు ప్లాస్టిక్ సర్జరీ ఇలా సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని అన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమార్ చొరవ తీసుకుని జగిత్యాలకు అంబులెన్స్, ఎం ఆర్ ఐ స్కాన్, వైద్య విద్యార్థులకు గ్రామాల్లో వైద్య సేవలు గాను3 బస్సు లు అవసరం ఉంటుంది అని మార్చురి వ్యాన్ కూడా అవసరం ఉందని వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రం లోనే అత్యధికంగా16 పల్లె దవాఖాన లు జగిత్యాలకు మంజూరు అయ్యాయని తెలిపారు. 5వేల ఇండ్లు కు ఒక బస్తీ దవాఖాన అవసరం ఉందని మంజూరు చేయాలనీ కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వైద్యానికి కావలసిన అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా మెడికల్ హాబ్ గా తయారైందని జిల్లా ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని జిల్లా ప్రజలు అందరు ప్రభుత్వం అందిస్తున్న అన్నిరకాల వైద్యసదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మెడికల్ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, డి.ఎం.ఎచ్.వో సుజాత, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఆశ వర్కర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు తూట్లు

మొదటిపేజీ తరువాయి

పూర్తి వివరాలలోకి వెళితే... జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు ఆరుమాసాల క్రితం కొత్తగా వచ్చిన అధికారి ఇప్పటికి పలు సంఘటనలలో వివాదస్పదుడుగా పేరు తెచ్చుకున్నారు. కొద్ది రోజుల క్రితం జమ్మికుంట మండలంలోని ఒక గ్రామ పంచాయతి కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇండ్లకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంజూరు పత్రం ఆధారంగా స్థానిక గ్రామ పంచాయతీ నుండి కార్యదర్శి ద్వారా కూపన్ తీసుకుంటారు. ఓ మహిళా లబ్ధిదారి సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వద్దకి వెళ్ళి అదే రోజు తేది పైన కూపన్లు తీసుకుంది. ఈ అంశం పై ఎలాంటి సంబంధం లేని పోలీస్ అధికారి పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి నువ్వు ఏమానుకుం టున్నావు... వాడేవ్వడు... వీడేవ్వడు... నిన్ను ఎవ్వడు రాయమన్నాడు.... నువ్వు ఉన్న ఫలంగా పోలీస్ స్టేషన్ కు బుక్కులు తీసుకోని వచ్చేయమంటూ ఆ పోలీస్ అధికారి కార్యదర్శికి హుకుం జారీ చేశాడు. కార్యదర్శికి జరిగిన అవమానానికి ఏ తప్పు చేయకపోయినా ఒక పోలీస్ అధికారి తాను చిన్న స్థాయి ఉద్యోగిని అయినప్పటికి తన పై దురుసుగా ప్రవర్తించిన తీరు పై ఆవేదన చెంది కార్యదర్శి బుక్కులు పట్టుకోని అప్పటికప్పుడు జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు వెళ్ళాడు. అప్పటికి అధికారి అక్కడ ఉన్న స్టేషన్ కు వచ్చిన ప్రజల ముందు సంబంధిత పోలీస్ అధికారి ఏ మాత్రం కోపం తగ్గకుండా ఏం... తమాషాలు గిట్లా చేస్తున్నావా... ఉద్యోగం చేయబుద్ధి అయితాలేదా...?? ఏమానుకుంటున్నావు అంటూ తన దురుసు ప్రవర్తనను అక్కడి ప్రజల ముందు మరోసారి ప్రదర్శించారు. దీనితో కలత చెందిన పంచాయతీ కార్యదర్శి జరిగిన సంఘటనను పంచాయతీ కార్యదర్శుల బాధ్యుల సంఘంకు చెప్పుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రదేశంలో సమావేశమైనట్లు తెలిసింది. సంబంధిత పోలీస్ అధికారి అకారణంగా దూషించిన కారణంగా కార్యదర్శికి క్షమాపణలు చెప్పించే వరకు మండలంలోని గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక కూపన్లు జారీ చేసేది లేదని, వారు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అధికారి దూషించిన ఆడియోను, అధికారి తీరు పై పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల సంఘానికి నివేదిక పంపుతున్నట్లు తెలిసింది. ఈ అధికారి దురుసు ప్రవర్తన పై రాష్ట్ర సిఎంవో ఆఫీస్ కు పలువురు పంపినట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు పొందిన లబ్ధిదారులకు గ్రామం నుండి పంచాయతీ కార్యదర్శుల ద్వారా కూపన్లు ఇస్తుండడంతో జమ్మికుంట ప్రాంతంలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి గ్రామాలకు ఇసుక చట్ట పరంగా లీగల్ గా వెళ్తుండడంతో పోలీస్ అధికారులకు రావాల్సినటువంటి ముడుపులు తగ్గిపోవడంతో ఈ అధికారి తన ఆక్రోశాన్ని కార్యదర్శి పై వెల్లకక్కినట్లు మండలంలో ప్రజలు అనేక విధాలుగా చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఒక ప్రభుత్వ ఉద్యోగి ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగం పీకీస్తా.... బట్టలు ఊడదీస్తా అని మాట్లాడడాన్ని ప్రజలు ఖండిస్తున్నారు.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు

# సంసిద్ధంగా ఉండాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ.రాణి కుముదిని

మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో 3 మున్సిపాలిటీలు, 1 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, అవసరమైన పోలింగ్ సిబ్బంది సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఇతర సిబ్బంది సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 4 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లో గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బల్దియాపై నేతల గురి....

– బలమైన అభ్యర్థుల కోసం కొనసాగుతున్న అన్వేషణ

– ముఖ్యులకు పార్టీల పచ్చజెండా

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎలాగైనా మున్సిపాలిటీలను దక్కించుకోవా లనే లక్ష్యంతో పార్టీల నేతలున్నారు. ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను ఈ సారి కైవసం చేసుకుని బల్దియాలపై జెండాలను ఎగురవేయాలని వ్యూహాలు రచిస్తున్నాయి. చైర్‌పర్సన్ పదవులను పొందాలని అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించుకుంటున్నాయి. ఎన్నికల బరిలో ప్రజల్లో బలమైన అభ్యర్థులను దించడంపైనే అన్ని పార్టీలు దృష్టి సారించాయి. అన్ని అర్హతలు, ప్రజాబలం, ఆర్థికంగా ఉన్న అభ్యర్థుల కోసం ఆయా పార్టీలు గాలింపు మొదలు పెట్టాయి. రిజర్వేషన్‌లు ఖరారు కావడంతో ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోగానే అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో ఆయా పార్టీల అగ్రనేతలు తలమునకలై ఉన్నారు. అభ్యర్థుల ఎంపిక చేసే పనిలో పార్టీలు ఉండడంతో రోజురోజుకు రాజకీయ వాతవరణం వేడెక్కుతుంది. అభ్యర్థుల ఎంపిక కోసం బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎవరికి వారే ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ వ్యూహాలు, ప్రతి వ్యూహాలు, సమీకణలతో కసరత్తు ముమ్మరం చేశాయి. వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపికతో పాటు చైర్‌పర్సన్ స్థానాల్లో బలమైన పోటీదారులను రంగంలోకి దించేలా ప్రయత్నాలు చేస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో బల్దియాలపై ఈసారి జెండా ఎగురవేయాలని రాజకీయ పార్టీలు చూస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికపై ప్రధాన పార్టీలైన బిఆర్‌ఎస్, అధికార కాంగ్రెస్, బిజెపి పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. సిరిసిల్లలో బిఆర్‌ఎస్ టికెట్ల కోసం పోటీ ఉండగా వేమలవాడలో కాంగ్రెస్ టికెట్ల కోసం పోటీ నెలకొంది. సిరిసిల్లలో ఎట్టి పరిస్థితుల్లోనైనా గులాభి జెండా ఎగురవేయాలని స్థానిక ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఉన్నారు. గతంలో కంటే అధిక కౌన్సిలర్ స్థానాలను సాదించి చైర్‌పర్సన్ పదవిని పొందాలని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారు. అందుకనుగుణంగా పకడ్బందీ వ్యూహ్యంతో అడుగులు వేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ కూడ కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని బావిస్తున్నప్పటికి గ్రూపులుగా విడిపోవడంతో పార్టీ నాయకుల్లో నిరాశ అలుముకుంది. నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి అధిక స్థానాలను సాధించి బిఆర్‌ఎస్‌ను ఓడించాలని ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈసారి తప్పని సరిగా అధిక మున్సిపల్ వార్డు స్థానాలను సాదించి పట్టు నిలుపుకోవాలని పట్టుదలతో ఉన్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల్లో పోటీ చేసే ముఖ్య నాయకులకు పచ్చజెండా ఊపడంతో అభ్యర్థులు ఇప్పటికే వార్డుల బాట పట్టారు. ఆయా నాయకులు ఇంటింటికి తిరుగుతూ అందరిని కలుస్తున్నారు. కెటిఆర్ బిఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమై దిశానిర్దేశం చేసి అధిక వార్డు స్థానాలలో గెలుపొందాలని ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి పనులను వివరించి ఓట్లు అడుగాలని చెప్పారు. బిఆర్‌ఎస్ టికెట్ల కోసం అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో మాత్రం పలు స్థానాలకు అభ్యర్థులు వార్డుల్లో తిరుగుతుండగా చాల వార్డుల్లో ఇప్పటి వరకు అభ్యర్థులు మాత్రం కనిపించడం లేదని పార్టీ నాయకులే చెబుతున్నారు. ఎలగైనా ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గతంలో కంటే అధిక స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటాలనే లక్ష్యంతో బండి సంజయ్ ముందుకు సాగుతున్నారు. మొత్తం మీద సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో పాగా వేసి ఆయా పార్టీలు సత్తా చాటాలనుకుంటున్నాయి. సిరిసిల్లలో కెటిఆర్‌కు మంచి పట్టు ఉండడంతో ఖచ్చితంగా మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని బిఆర్‌ఎస్ వర్గాలు అంటున్నాయి. అధికార కాంగ్రెస్‌పై వ్యతిరేకత, గ్రూపులు తమకు కలిసి వస్తుందని బిఆర్‌ఎస్ బావిస్తుంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించగానే రాజకీయ వాతవరణం ఒక్కసారిగా వేడెక్కేతుందని ఈ లోగానే ఆయా పార్టీల నుంచి పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు టికెట్ల వేటలో ఉన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మొబైల్ ఎక్స్ రేను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి ముక్త బారత్ లో భాగంగా 24 లక్షతో మొబైల్ ఎక్స్ రే ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా పరిధిలోని గుర్తింపు పొందిన టీబీ రోగులకు మొబైల్ ఎక్స్ రేల ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్యం



అందించేందుకు వారి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోకి వెళ్లి టీబీ రోగులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో రజిత, డి ఐ ఓ సంపత్ వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ పులి సత్తయ్య, వైద్య సిబ్బంది ఆంజనేయులు, మహేందర్ రెడ్డి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు

### నవాబుపేటలో ఉచిత పశు వైద్య శిబిరం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం లో నూతన సర్పంచ్‌లు కలెక్టర్ ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి గ్రామస్థులకు చక్కటి వైద్య సేవల్ని అందిస్తున్నారు. మంగళ వారం రోజున ఉల్లంపల్లి, గునుకులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య శిబిరానికి చక్కటి స్పందన లభించింది. గునుకులపల్లి గ్రామంలో డిప్యుటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజగోపాల్ వైద్య శిబిరాన్ని పరిశీలించడం జరిగింది. గ్రామస్థులకు బీపీ, షుగర్, తైరాయిడ్, అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేసీ, ఆరోగ్య జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ లక్ష్మి ప్రసన్న, సర్పంచ్‌లు అలువాల శంకర్, గునుకుల మధు సూదన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అరుణ్, జ్యోతి, సంపత్, ఉపసర్పంచ్ లు, పాలకవర్గం, ఏ ఎన్ ఎం లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## పశు వైద్య శిబిరానికి స్పందన



నవాబ్‌పేట గ్రామంలో డి ఎల్ డి ఏ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమంలో 70 పశువులకి గర్భకోశ చికిత్సకి సంబంధించి మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే దూడలకి నట్టల మందులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, సాంబాశివరావ్, సర్పంచ్ గూళ్ల రజిత రాజు, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది జెరిపోతుల శ్రీనివాస్ గుగ్గిల సత్యం, గోపాలమిత్ర సూపర్వైజర్ రామ్ రెడ్డి, గోపాలమిత్ర భూర్ల కుమార్ కరీంనగర్ డైరీ నవాబుపేట పాలకేంద్రం అధ్యక్షులు నరేందర్ సింగ్, సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తత లోపంతో ప్రమాదం

### కొడిమ్యాల సమీపంలో క్వాలిస్ బోల్తా.

### స్వల్ప గాయాలతో తప్పించుకున్న కుటుంబం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ శివారులో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం మరోసారి డ్రైవింగ్‌లో నిరక్ష్యం ఎంత ప్రమాదకరమో రుజువు చేసింది. వరంగల్ జిల్లాకు చెందిన శివరాత్రి సురేష్ కుటుంబంతో కలిసి పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. గురువారం రోజున ఉదయం సుమారు 11 గంటల సమయంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనం పూర్తిచేసుకున్న అనంతరం కొండగట్టు వైపు వెళ్తున్న క్వాలిస్ వాహనం టీఎస్10ఈవై9283 నాచుపల్లి శివారులోని బృందావన రిసార్ట్ సమీపంలో తన ముందున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చిన్న కెనాల్‌లోకి బోల్తా పడింది.



వాహనాన్ని సురేష్ బావ అయిన పల్లెపు రాజు నడుపుతున్నట్లు సమాచారం. ప్రాథమికంగా అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌నే ప్రమాదానికి కారణంగా పోలీసులు గుర్తించారు. వాహనంలో ఉన్న సురేష్‌తో పాటు అతని కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు కావడంతో పెద్ద ప్రమాదం తప్పినట్టయింది. గాయపడిన వారిని వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై బాధితుడు శివరాత్రి సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహనాన్ని నిరక్ష్యంగా నడిపినట్లు ఆరోపణలతో పల్లెపు రాజుపై కొడిమ్యాల ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పుణ్యక్షేత్రాలకు వెళ్లే మార్గాల్లో వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో పాటు, చిన్న నిరక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తున్నట్లు ఇటువంటి ఘటనలు సూచిస్తున్నాయి. ప్రయాణికుల భద్రతే ప్రధానమని గుర్తించి డ్రైవర్లు వేగ నియంత్రణతో పాటు అప్రమత్తత పాటించాల్సిన అవసరం ఉందని పోలీసులు సూచిస్తున్నారు.

## ప్రజలపై యుద్ధం చేస్తున్న ప్రభుత్వం

### 24, 25న విరసం 30వ మహాసభలు కరపత్రం ఆవిష్కరించిన ప్రజా సంఘాల నాయకులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు మేధావులపై నిర్బంధం, నిరసనకారులపై దాడులు వంటి చర్యలతో ప్రభుత్వం ప్రజలపై యుద్ధం చేస్తున్నదని ఆరోపించారు. విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 24, 25 తేదీల్లో విప్లవ రచయితల సంఘం (విరసం) 30వ రాష్ట్ర మహా సభలు జరుగనున్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా విప్లవోద్యమ దశలన్నింట్లో విరసం చురుగ్గా పని చేస్తోందన్నారు. ఈ సందర్భంలో విరసం తన 30వ మహాసభలను



నిర్వహిస్తున్నదని, తమిళ రచయిత్రి సుకీర్త రాణి, కేరళ మార్క్సిస్ట్ నాయకులు అజిత్, ప్రొఫెసర్ కాశీం, ఓయు ప్రొఫెసర్ సరోజ్ గిరి, ఢిల్లీ యూనివర్సిటీ నర్ల రవి, ప్రొఫెసర్ హరగోపాల్, కళ్యాణ్ రావు, సీమా ఆజాద్, పాణి వక్తలుగా పాల్గొంటున్నా ఈ మహాసభలకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కవులు, కళాకారులు, మహిళా, విద్యార్థి, యువత అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార్ స్వామి, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, బండారి రాజలింగు, బండి శంకర్, శ్రీపతి రాజగోపాల్, నక్క సత్య నారాయణ, కె.రాజు, కె.అంజన్న, వెల్తురు సదానందం, ఐత బాపు, మల్లేశం తదితరులున్నారు.

## ఓదెల మల్లన్న ఆలయంలో జనవరి 27న బహిరంగ వేలం

**ఓదెల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పెద్ద దేవాలయాల్లో ఒకటైన పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం లో అమ్ముకొను హక్కు పొందటం కొరకు జనవరి 27 2026న టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో బి సదయ్య పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు బుకింగ్ ఆఫీస్ లో టెండర్ దరఖాస్తు ఫారం 20 జనవరి 2026 నుండి 27 2026 మంగళవారం 10 గంటల వరకు 500 రూపాయలు చెల్లించి పొందగలరని ఆలయ ఈవో బి సదయ్య ఒక ప్రకటన తెలిపారు

# నేరాలు-దారుణాలు

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**రామగిరి, ప్రభాతవార్త:**



కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధి రాజాపూర్‌కు చెందిన గడ్డి ముత్యాలుకు చెందిన ఎద్దు విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందింది. రామగిరి, కమాన్‌పూర్ మండలాల శివారులో గల రాజు భాయమ్మ మాటు చౌత వాగు వద్ద గల ట్రాన్స్ఫార్మర్ ప్రక్కన ఎద్దు మేస్తూ విద్యుత్ తీగలకు తగలడంతో మృతి చెందింది. ఎద్దు మృతి చెందడంతో నిరుపేద రైతు గడ్డి ముత్యాలు రోధించాడు. ఎద్దు విలువ సుమారు రూ.80 వేల ఉంటుందని బాధిత రైతు తెలిపారు. కాగా కల్వచర్ల లైన్మెన్ ఆకుల శ్రీనివాస్ ప్రమాదవ స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. బాధిత రైతుకు 80 వేల రూపాయల నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, గుండారం సర్పంచ్ జంగిలి పోశాలు, ఉపసర్పంచ్ అంబిరి రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## షార్ట్ సర్క్యూట్ తో కరీంనగర్ పాలకేంద్రం దగ్ధం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



షార్ట్ సర్క్యూట్‌తో తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని కరీం నగర్ పాలకేంద్రం దగ్ధం అయింది. మంగళవారం మధ్యాహ్నం షార్ట్ స ర్క్యూట్ తో మంటలు రావడంతో పాల కేంద్రంలో ఉన్న కంప్యూటర్, ఇన్వేటర్, మానేటర్ సిపి, మిల్కోఆనేజర్, వెయింగ్ మిషన్ తో పాటు వైరింగ్ పూర్తిగా కాలిపోయిందని సుమారు వీటి విలువ 1,50,000 వరకు ఉంటుందని రేణికుంట కరీంనగర్ పాలకేంద్రం చైర్మన్ తమ్మణవేణి శ్రీనివాస్ తెలిపారు.

## మెట్‌పల్లిలో రెచ్చిపోయిన చైన్ స్నాచర్స్

### -పట్టపగలే వృద్ధురాలి గొలుసు అపహరణ

### -చైన్ స్నాచర్స్ కోసం పోలీసుల వేట



**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:**

మెట్ పల్లి పట్టణంలో చైన్ స్నాచర్స్ పట్టపగలే బీభత్సం సృష్టించారు. పట్టణానికి చెందిన వన్నెల గంగు అనే వృద్ధురాలు మెడల నుండి సుమారు మూడు తులాల బంగారు గొలుసును మంగళవారం చైన్ స్నాచర్స్ దాడి చేసి ఎత్తుకెళ్లారు అడ్డుకోబోయిన కొడుకు రవి పై దాడి చేసి బంగారు గొలుసును పట్టుకెళ్ళిపోయారు. స్థానికుల కథనం ప్రకారం. కళానగర్ కెనాల్ వద్ద దోబిఘాట్ లో బట్టలు ఉతుకుతుండగా బైక్ మీద ఇద్దరు వ్యక్తులు మాస్కులు ధరించి వచ్చి వృద్ధురాలు మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లిపోయారు. అడ్డుకోబోయిన ఆమె కొడుకు రవి పై దాడి చేయగా ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇరువురిని ఆసుపత్రికి తరలించారు. వారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చైన్ స్నాచర్స్ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. పట్టపగలే దొంగతనం జరగడంతో కాలనీవాసులతోపాటు పట్టణ వాసులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు.! దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని, మండలంలోని మాస్కులు ధరించి అనుమానాస్పదంగా బైకులపై తిరుగుతున్న వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను ఎస్సై కిరణ్ కుమార్ కోరారు.

## 23న ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ఈ నెల 23న ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమాన్ని కరీంనగర్‌లో నిర్వహిస్తున్నట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి), 'ఇన్నో వేషన్ పంచాయత' కార్యక్రమాన్ని కరీంనగర్ ప్రాంతానికి విస్తరిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో స్వదేశీ సంకల్ప పరుగు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ కోరుట్ల పాఠశాల ఆధ్వర్యంలో స్వదేశీ వస్తు వాడకంపై (టూకే) 2రీ పరుగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ స్వీతీ అనూప్ మాట్లాడుతూ నేటి దేశ పరిస్థితులలో మనం అందరం స్వదేశీ వస్తు వాడకంపై అవగాహన కలిగి ఉండాలని దీనికొరకు సరస్వతి శిశు మందిర్ వారు ఈరోజు స్వదేశీ సంకల్ప పరుగు 2కె రన్ నిర్వహించడం చాలా ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ఇట్టి విషయంలో అందరం కూడా స్వదేశీ వస్తువులు వాడుతూ మన దేశ అభివృద్ధిలో భాగస్వాములము కావాలని కోరారు. పాఠశాల ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవి కిరణ్ మాట్లాడుతూ నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం నాలుగవ స్థానంలో నుండి మూడో స్థానానికి వెళ్లడానికి ఇట్టి స్వదేశీ వస్తు




వాడకం చాలా అవసరమని మనందరం కూడా స్వదేశీ వస్తువులనే ఎక్కువగా వాడాలని, తద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. అలఈ నెలలో వివేకానంద స్వామి జయంతి, సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని ఇట్టి స్వదేశీ సంకల్ప పరుగు నిర్వహించుకోవడం చాలా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వీతీ అనూప్ ,డాక్టర్ వేముల రవి కిరణ్,డాక్టర్ ఒడ్నాల నరేష్, ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కోశాధికారి నీలి శ్రీనివాస్, సమితి ఉప అధ్యక్ష కార్యదర్శులు వడ్లకొండ రాజ గంగాధర్, చెట్పల్లి శంకర్, ప్రబంధ కారిణి సభ్యులు అందె శివ ప్రసాద్, కొత్త సందీప్, తాటికొండ విశాల్, సమితి సభ్యులు ముదిగొండ రాజేశం, భీమనాతి రాజా గంగారం ,పిస్కా రమేష్ ఆర్ఎస్ఎస్ కోరుట్ల ప్రముక గట్ల ప్రవీణ్, ఆర్ఎస్ఎస్ పెద్దలు గట్ల శివకుమార్, అడ్వకేట్ బద్రి సృజన్, మార్గం నరేష్, వాసం పవన్, లింగ ఉదయ్ కుమార్, మానుక రజనీకాంత్, అల్లాడి మహేష్, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం పోషకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## బిజెపి జాతీయ అధ్యక్షుని ప్రమాణ స్వీకారం మండల కేంద్రంలో సంబరాలు

కథలాపూర్ ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ జాతీయ నూతన అధ్యక్షునిగా నితిన్ నబిన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వేములవాడ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ శుభాకాంక్షలు తెలిపారు కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి ఆనందాన్ని పంచుకున్నారు. నూతన జాతీయ అధ్యక్షుని నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతూ దేశ సేవలో ముందుకు సాగాలని డాక్టర్ వికాస్ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 7వ వార్డు ప్రజలకు జరిగిన అన్యాయంపై స్పందించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పురపాలక ఎన్నికల నేపథ్యంలో కోరుట్ల పట్టణంలోని 33 వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేయగా ఏడో వార్డుకు ప్రజలకు జరిగిన అన్యాయానికి అధికారులు స్పందించాలని బిజెపి నాయకులు గుజ్జేటి రాజేందర్ అన్నారు. పట్టణంలోని అర్బన్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని8వ వార్డులో 303 మంది ఎస్టీ ఓటర్లు,12వ వార్డులో 186 మంది ఎస్టీ ఓటర్లు,23వ వార్డులో 96 మంది ఎస్టీ ఓటర్లు ఉన్నప్పటికీ,ఆ వార్డులకు జనరల్ రిజర్వేషన్ కేటాయించారని తెలిపారు. కేవలం 57 మంది ఎస్టీ ఓటర్లు మాత్రమే ఉన్న 7వ వార్డుకు ఎస్టీ రిజర్వేషన్ కేటాయించడం వెనుక ఉన్న నిబంధనలు, ప్రమాణాలు ఏమిటో స్పష్టంగా వివరించాగలరన్నారు. ఈ నిర్ణయం వల్ల బీసీ వర్గాలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్టీ సోదరులతో నాకు ఎలాంటి విభేదాలు లేవను, రాజ్యాంగ బద్ధంగా, నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు కేటాయిస్తే మేము మనస్పూర్తిగా స్వాగతిస్తామని, రాజ్యాంగ ప్రక్రియ ప్రకారం ఈ రిజర్వేషన్ ఎలా ఖరారైందన్నారు?ఈ సమావేశంలో అర్బన్ కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## భీమారంలో యువకుడు ఆత్మహత్య

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండల కేంద్రానికి చెందిన వడ్లకొండ చంద్రశేఖర్ (19) అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు భీమారం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ కావడంతో మానసికంగా కుంగిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం జగిత్యాల లో తల్లితో నివాసం ఉంటున్న మృతుడు జగిత్యాల నుంచి జనవరి 16న తన టెన్త్ బ్యాచ్ గెట్‌టుగెదర్ పార్టీ కోసం భీమారంకు వచ్చి, పార్టీ అనంతరం తన పాత ఇంటిలో నానమ్మ వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో 19వ తేది రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఇంటిలోని దూలానికి ఉరివేసుకొని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## కట్లకుంటలో 17 బీసీ కులాల సంయుక్త బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**మేడిపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని కట్లకుంట గ్రామంలో 17 బీసీ కులాల సంయుక్త బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని సభ్యుల సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీసీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా నూతన అధ్యక్షులుగా శ్రీపతి దామోదర్, ఉపాధ్యక్షులుగా బిరుదురాజు అశోక్, కార్యదర్శిగా బక్కశెట్టి రాజరెడ్డి, కోశాధికారిగా మదాసు రవి, రైటర్గా కట్ట రమేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా బెజ్జారపు అనిల్ కుమార్ లు ఎన్నికయ్యారు. అనంతరం పలువురు మాట్లాడుతూ, బీసీ వర్గాల హక్కులు, సంక్షేమం, సామాజిక అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షి ంచారు. నూతన అధ్యక్షులు శ్రీపతి దామోదర్ మాట్లాడుతూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసి ప్రతి బీసీ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు.

## ఎస్జీఫ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గోవిందారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

**భీమారం, ప్రభాతవార్త:**




భీమారం మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ క్రీడా ప్రతిభను చాటుకునే అవకాశం దక్కించుకుని గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.పాఠశాలకు చెందిన పి. నవదీప్, పి. రిశ్వంత్, ఎన్. జశ్వంత్, ఏ. రజిత, ఎస్. స్ట్రీనా, కే. మైత్రి అనే విద్యార్థులు అండర్ 17 విభాగంలో ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై గోవిందారం పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ అశ్ఫాక్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.ఎంపికైన విద్యార్థులు నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిర్వహించనున్న అండర్ 17 రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు పీడీ ప్రశాంత్ తెలిపారు.ఈ సందర్భంగా గోవిందారం గ్రామ సర్పంచ్ పుల్లూరి ఉమారాణి దేవయ్య మాట్లాడుతూ,రాష్ట్రస్థాయి పోటీలకు మన గ్రామ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం గోవిందారం గ్రామానికి ఎంతో గర్వకారణం అని, విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బింగి స్వామి, ఎంపీసీ ఛైర్మెన్ ప్యాట లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## వేము నరేందర్ ని కలిసిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్ పర్సన్ గా ఎన్నికైన సందర్భంగా ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేము నరేందర్ రెడ్డిని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు, కరీంనగర్ గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మ శ్రీరామ్ లు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నవ దుర్గా సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

నవ దుర్గా సేవా సమితి పద్మపురి వాడ (కాపు వాడ)వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ నూతన అధ్యక్షులుగా నీలి షణ్ముఖ్, ఉపాధ్యక్షులు నీలి శ్రవణ్, ప్రధాన కార్యదర్శి జాప రామ్ నివాస్, సంయుక్త కార్యదర్శిగా శ్రీరాముల సిద్ధు, కోశాధికారి పెద్దబోయిని రోహిత్, కార్య నిర్వాహక సభ్యులుగా ఎడ్ల గణేష్, కార్య నిర్వాహక సభ్యులుగా రాధారపు ఉదయ్, ప్రధాన సాక్షులుగా శ్రీరాముల రాహుల్, రాధారపు యశ్వంత్ లు ఎన్నికయ్యారు.



# సింగరేణికి 'నైని' సెగ

## టెండర్ల రద్దుతో వెనక్కి తగ్గిన సర్కారు

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలిచిన సింగరేణి కొలియరీస్ కంపెనీ మరోసారి రాజకీయ వేడికి కేంద్రబిందువైంది. రాష్ట్రంలో అధికార-ప్రతిపక్షాల మధ్య సాగుతున్న రాజకీయ పోరాటంలో తాజాగా ఒడిశాలోని 'నైని' బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదం కొత్త మంటలు రేపింది. ఒకవైపు ప్రభుత్వ నిర్ణయాలపై అనుమానాలు వెల్లువెత్తుతుండగా, మరోవైపు సింగరేణి భవితవ్యంపై కార్మికులు, ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది.నైని బ్లాక్ టెండర్ల రద్దుతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నప్పటికీ, ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో దీర్ఘకాలిక ప్రభావం చూపేలా ఉంది. ఇప్పటికే ప్రైవేటీకరణ ఆరోపణలు, భారీ బకాయిల భారం, కొత్త గనుల వేలం విధానం వంటి అంశాలతో కునారిల్లుతున్న సింగరేణి చుట్టూ ఇప్పుడు మరో వివాదం చేరింది.

### మలుపు తిప్పిన 'నైని' వివాదం

ఒడిశాలోని నైని బొగ్గు గనుల తవ్వకాల కోసం సింగరేణి చేపట్టిన టెండర్లే ఈ రాజకీయ తుఫాన్‌కు కారణమయ్యాయి. టెండర్ ప్రక్రియలో ప్రభుత్వం పెట్టిన కొన్ని నిబంధనలు విపక్షాలకు ఆయుధంగా మారాయి. ముఖ్యంగా టెండర్ దాఖలు చేయాలంటే ముందుగానే 'సైట్ విజిట్ సర్టిఫికేట్' తప్పనిసరి అన్న నిబంధనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.బీఆర్ఎస్ పార్టీ ఈ నిబంధనను మొదటగా ప్రశ్నించింది. ఇది సాధారణ సంస్థలకు అందని విధంగా ఉండి, పాలకులకు సన్నిహితంగా ఉన్న కొందరు ప్రైవేటు సంస్థలకే అనుకూలంగా రూపొందించారన్న ఆరోపణలు చేసింది. సైట్ విజిట్ సర్టిఫికేట్ పొందే ప్రక్రియలోనే అవకతవకలు జరిగే అవకాశముందని, ఇందులో వేల కోట్ల రూపాయల లావాదేవీలు దాగి ఉండవచ్చని ప్రతిపక్ష నేతలు బహిరంగంగానే ఆరోపించారు.ఈ విమర్శలు కేవలం రాజకీయ ఆరోపణలుగా పరిమితం కాకుండా ప్రజల్లోనూ చర్చకు దారితీశాయి. సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలో పారదర్శకత ప్రశ్నార్థకంగా మారుతోందన్న అభిప్రాయం బలపడింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం డిఫెన్స్‌లో పడింది.

### టెండర్ల రద్దు.. ఒత్తిడికి లొంగడమేనా?

విపక్షాల నుంచి పెరుగుతున్న ఒత్తిడి, మీడియా విమర్శల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనూహ్యంగా స్పందించింది. నైని బ్లాక్ టెండర్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం పారదర్శకత కోసమేనని, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా మళ్లీ కొత్త విధానంతో టెండర్లు పిలుస్తామని ప్రభుత్వం వివరణ ఇచ్చింది.అయితే రాజకీయ వర్గాల్లో మాత్రం దీనిపై భిన్నమైన చర్చ సాగుతోంది."ఇది పారదర్శకత కోసమా? లేక విపక్షాల ఒత్తిడికి తలవంచడమా?" అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. టెండర్ నిబంధనలపై ప్రభుత్వం మొదటే సరైన స్పష్టత ఇవ్వలేదని, విమర్శలు పెరిగిన తర్వాతే వెనక్కి తగ్గిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.బీఆర్ఎస్ నేతలు అయితే దీన్ని తమ విజయంగా ప్రకటించుకుంటున్నారు. "ప్రభుత్వంలో అవినీతి లేకపోతే టెండర్లను ఎందుకు రద్దు చేశారు?" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారం కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీసేలా మారుతోందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

### బకాయిల 'భారం'.. సింగరేణికి సంక్షోభమా?

నైని వివాదంతో పాటు సింగరేణి సంస్థపై మరో భారీ మేఘంలా కమ్ముకున్న అంశం బకాయిల భారం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, విద్యుత్ సంస్థల నుంచి వసూలు కావాల్సిన మొత్తాలు, పన్నుల రూపంలో పెరిగిన భారంతో సింగరేణి ఆర్థిక పరిస్థితి క్రమంగా క్షీణిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి.బీజేపీ నేతలు ఈ అంశాన్ని తీవ్రంగా లేవనెత్తుతున్నారు. సుమారు రూ.50 వేల కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయాయని వారు పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా సింగరేణి నిధులను ఇతర అవసరాలకు మళ్లించారన్న ఆరోపణలూ చేస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం తో విచారణ జరపాలని కమలదళం డిమాండ్ చేస్తోంది.సింగరేణి వంటి లాభదాయక సంస్థను ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దానిని బకాయిల భారం కింద నలిపేస్తోందన్న ఆరోపణలు కార్మిక సంఘాల్లోనూ ఆందోళన రేకెత్తిస్తున్నాయి. జీతాలు, బోనసులు, సంక్షేమ పథకాల భవిష్యత్‌పై అనిశ్చితి పెరుగుతోందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విస్తరణా? ప్రైవేటీకరణా?

సింగరేణి చుట్టూ ఎప్పటి నుంచో కొనసాగుతున్న మరో ప్రధాన అంశం ప్రైవేటీకరణ భయం. కేంద్ర ప్రభుత్వం పలు సందర్భాల్లో సింగరేణి ప్రైవేటీకరణ జరగదని స్పష్టం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయని కార్మిక సంఘాలు అంటున్నాయి.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైతం సింగరేణిలో 51 శాతం వాటా రాష్ట్ర ప్రభుత్వానిదేనని, దాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే ఉద్దేశం లేదని తేల్చి చెప్పారు. అయినప్పటికీ, కొత్త బొగ్గు గనుల వేలం విధానం వల్ల సింగరేణికి అవకాశాలు తగ్గిపోతున్నాయన్న వాదన వినిపిస్తోంది.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కమర్షియల్ మైనింగ్ విధానంతో అనేక బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు సంస్థల చేతికి వెళ్తున్నాయి. ఫలితంగా సింగరేణి కొత్త ప్రాజెక్టులు పొందడంలో వెనుకబడుతోందని, దీర్ఘకాలంలో ఇది సంస్థను బలహీనపరిచే ప్రమాదముందని కార్మిక సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

### బంగారం గనులు.. సోలార్ వెలుగులు

ఈ వివాదాలు, ఆందోళనల మధ్యే సింగరేణి తన మనుగడ కోసం కొత్త దారులు వెతుకుతోంది. బొగ్గుపైనే పూర్తిగా ఆధారపడితే భవిష్యత్‌లో సమస్యలు తప్పవన్న అంచనాతో సంస్థ విస్తరణ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.ఇతర రాష్ట్రాల్లో బంగారం, రాగి వంటి ఖనిజాల తవ్వకాలకు సంబంధించిన టెండర్లలో పాల్గొనే దిశగా అడుగులు వేస్తోంది. దీనితో పాటు పునరుత్పాదక శక్తి రంగంలోకి ప్రవేశించేందుకు సోలార్, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. ఇప్పటికే కొన్ని గనుల ప్రాంతాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందుతున్నాయి.ఈ మార్పులు సింగరేణికి కొత్త ఊపిరినిస్తాయని, దీర్ఘకాలంలో సంస్థను నిలబెట్టే ప్రయత్నమని యాజమాన్యం భావిస్తోంది. అయితే రాజకీయ వివాదాలు, ఆర్థిక భారం కొనసాగితే ఈ ప్రణాళికలు ఎంతవరకు ఫలిస్తాయన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

### సింగరేణి భవితవ్యం ప్రశ్నార్థకం

నైని బ్లాక్ వివాదం తాత్కాలికంగా టెండర్ల రద్దుతో ముగిసినట్లే కనిపించినా, ఇది సింగరేణి చుట్టూ కొనసాగుతున్న పెద్ద సంక్షోభానికి ఒక ప్రతిబింబంగా మారింది. రాజకీయ ఆరోపణలు, బకాయిల భారం, ప్రైవేటీకరణ భయం, కొత్త విధానాల ఒత్తిడి.. ఈ అన్నింటి మధ్య సింగరేణి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది.తెలంగాణ ఆర్థిక స్థిరత్వానికి కీలకమైన ఈ సంస్థను రాజకీయ లెక్కలకు బలి చేయకుండా, పారదర్శకతతో, దీర్ఘకాలిక దృష్టితో కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. లేదంటే 'నైని' వివాదం లాంటి అంశాలు భవిష్యత్తులో మరిన్ని మంటలు రేపే అవకాశం ఉందన్న హెచ్చరికలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

## కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సన్మానం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు లక్ష్మీ పురం గ్రామ సర్పంచ్ మేకల లావణ్య జనార్ధన్ రెడ్డి శాలువాలతో మంగళవారం సన్మానించారు. ఈనెల 11న హనుమకొండ గిరిజన భవన్ లో నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలకు లక్ష్మపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల లో ని విద్యార్థులు పాల్గొని మెడల్స్ సాధించారు.మెడల్స్ సాధించిన వారిలో కొండిల్ల మహాలక్ష్మి, కొండిల్ల ఆదిత్య, ఈరవేన హరీష్, నల్ల కొండిల్ల మనోజులు పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులకు లక్ష్మపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో, సర్పంచ్ తో పాటు పెద్దంపేట సర్పంచ్ దాసరి సునీత, ఉపసర్పంచ్ జంగిల్ తిరుపతి, డ్రాగన్స్ కుంగ్ గ్రాండ్ మాస్టర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత కొండిల్ల సదానందమును ప్రత్యేకంగాఅభినందించారు .పాలకవర్గం



విద్యార్థిని విద్యార్థులను శాలువాలతో సన్మానించారు పాలకవర్గంతో పాటు గ్రామ ప్రముఖులు సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మన గ్రామానికి గ్రామపంచాయతీకి మరిన్ని మెడల్స్ మరియు ఛాంపియన్షిప్ సాధించి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థి విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షులుగా మట్ట రాజయ్య

రామగిరి, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన మట్ట రాజయ్యను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ బోగే పద్మ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ బలోపేతానికి కృషి చేయాలని ఆదేశించారు. సంఘ నియమాలకు కట్టుబడి



క్రమశిక్షణతో పనిచేయాలని, క్రమశిక్షణ తప్పినచో క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని, ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర చైర్మన్‌కు చెప్పి చేయాలని సూచించారు. ఈ పదవిలో ఒక సంవత్సరం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మట్ట రాజయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా నిమించినం దున రాష్ట్ర చైర్మన్ బోగే పద్మకి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల సంతాపం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తూ, డిప్యూటేషన్‌పై తాట్పుండ్ ఆంజనేయ స్వామి దేవస్థానానికి బదిలీ అయిన పీచర రంగారావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అకాల మృతితో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగులు సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రంగా రావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఉద్యోగులు ప్రార్థించారు.

## శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం

### - బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలో, భీమన్న ఆలయం వద్ద శానిటేషన్ నిర్వహణలో దేవదాయ శాఖ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర, రానున్న మహాశివరాత్రి నేపథ్యంలో రాజన్న ఆలయ అనుబంధ ఆలయమైన భీమన్న ఆలయానికి భక్తులు రద్దీ విపరీతంగా పెరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం మ్యాన్ పవర్‌ను పెంచకుండా ఉన్న సిబ్బందితో పనులు చేయించడంతో పూర్తి స్థాయిలో పనులు జరుగక తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇక్కడి పాలకులు కేవలం పేపర్లలో ప్రకటనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. ఇక్కడి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఎంతో కష్టపడి పని చేస్తున్నారని, కానీ భక్తుల రద్దీకి సరిపడా సిబ్బంది లేక పారిశుద్ధ్య లోపిస్తుందని అన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇన్చార్జి తాహసిల్దారుగా ఎస్. గిరి బాధ్యతలు స్వీకరణ

### బదిలీపై వెళ్లిన తాహసిల్దార్ కు ఘన సన్మానం



జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలంలో నాయబ్ తాహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ ను ఎలిగేడు డిప్యూటీ తాహసిల్దారుగా బదిలీపై వెళ్లగా అనిల్ కుమార్ ను స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా



సన్మానించారు.ఎలిగేడు లో నాయబ్ తాహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జి తాహసిల్దార్ ఎస్.గిరి కి జూలపల్లి తాహసిల్దారుగా బదిలీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ భవాని ప్రసాద్,మల్లికార్జున్,నాయకులు ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు తొంటి మధుకర్,మానుమండ్ల శ్రీనివాస్,వార్డు సభ్యులు పబ్బాల శంకర్,బొడిగే లక్ష్మణ్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

చందుర్తి,జనవరి ప్రభాతవార్త తమ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీడీవో రాధకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఆరోగ్య భద్రతతో పాటు,గత అసెంబ్లీ శీతాకాల సమావేశంలో రూ,,15600 జీతాల పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం కార్మికుల సమస్యల పై స్పష్టత ఇవ్వకుంటే విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## రైతులు మార్కెట్‌కు ఎండిన పసుపును తీసుకురావాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : పసుపు రైతులు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కు ఎండిన పసుపును తీసుకోవచ్చి గిట్టుబాటు ధర పొందాలని నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి సూచించారు. మండలం డబ్బా గ్రామంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ మార్కెట్ కు పచ్చి పసుపు తీసుకురావడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతారని, బాగా ఎండిన శుభ్రం చేసిన పసుపును తీసుక వస్తేనే వ్యాపారుల మధ్య పోటీ పెరిగి గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. పచ్చి పసుపునకు లాట్ నంబర్లు ఇవ్వబడదాని, దానికి త్వరగా ఫంగస్ బూజుసోకి నాణ్యత దెబ్బతింటుందని హెచ్చరించారు. రైతులు లాట్ నంబర్



తీసుకునేటప్పుడు మొబైల్ నంబర్ నమోదు చేయాలని, విక్రయం తర్వాత ఇనామ్ ద్వారా ఆన్‌లైన్ బిల్లు పొంది వెంటనే నగదు సరిచూసుకోవాలి.పచ్చి పసుపు విక్రయానికి అనుమతి లేదని ఎండిన పసుపునకు అధిక ధర ఉంటుందని అన్నారు. పచ్చి పసుపుకు ఫంగస్ పట్టే ప్రమాదం ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశెట్టి జీవన్, రైతులు పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త

## ఆర్య వైశ్య సంఘము ఆద్వర్యంలో ఘనంగా వాసవి మాతా ఆత్మర్పణ దినోత్సవం

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



వాసవి మాత ఆత్మఅర్పణ దినోత్సవం సందర్భంగా వాసవి దేవాలయంలో మంగళవారం అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో ఘనంగా పూజలు నిర్వహించారు. వేదపండితులు భాస్కర శర్మ బాలకృష్ణ శర్మ ఆద్వర్యం లో మొదట వాసవి మాత ఉత్స విగ్రహానికి పంచామృతాభిషేకం మరియు నవగ్రహ పూజ మరియు చండీ హోమం నిర్వహించారు. అధ్యక్షులు రాంబాబు దంపతులు చండి హవానాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ని కలసిన మెట్ పల్లి రేషన్ డీలర్లు

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



పట్టణానికి చెందినా రేషన్ డీలర్లు మంగళవారం తహసిల్దార్ నితా ని పట్టాణ అధ్యక్షులు బత్తుల మురళి ఆద్వర్యం లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి నేల ప్రబుత్వం పంపిణి చేస్తున్న రేషన్ సరుకులను ప్రజలకు సక్రమంగా అంద చేయాలనీ అన్నారు.రేషన్ డీలర్లు వారి సాధక బాధలను తహసిల్దార్ కి తెలుపగా సమస్యలనూ ఉన్నత అధికారులకు తేలుపుతనని అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## పదిలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి.



**మెట్ పల్లి, ప్రభాత వార్త:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మర్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల దృష్ట్యా మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులందరు ఉత్తీర్ణత సాధించాలంటే తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమని,ఇంటి వద్ద చదివించే భాద్యతతో పాటు,రెగ్యులర్ గా ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని, అప్పుడే వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు సీర్నంచ రవీందర్, రాజారామ్, జగదీశ్వర్, స్కైలాబ్, సరస్వతి,సురేఖ,విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్సై నవీన్ కుమార్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా నవీన్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన అనిల్ యాదవ్ మల్లాపూర్ మండలానికి బదిలీ కాగా, కథల పూర్ మండలంలో పని చేస్తున్న నవీన్ కుమార్ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు.




## సమాజంలో పత్రికల పాత్ర కీలకం

జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు లింబద్రి.



**మెట్ పల్లి కల్చరల్ ,ప్రభాతవార్త:** నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమ్మైందని జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు మైలరపు ల్నిబద్రి అన్నారు. పట్టణంలోని అయన కార్యాలయంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను మంగళవారం జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు మైలరపు ల్నిబద్రి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ..నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. నిజాలను నిర్భయంగా వ్రాసే ఏకైక పత్రిక వార్త పత్రిక అని అన్నారు .ఈ కార్యక్రమం లో పట్టాణ ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆర్యవైశ్య యువజన సంఘము అద్యక్షులు ఛకినం కేదార్నాథ్,వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్, కోట రమేశ్, దేశ వెని విజయ్, పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడును విడనాడి... విద్య పై దృష్టి సారించాలి

-- ప్రిన్సిపాల్



**వీణవంక, ప్రభాత వార్త:** విద్యార్థులు చెడును విడనాడి విద్య పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి, మండల విద్యాధికారి ఎస్. శోభారాణి లు అన్నారు. మంగళ వారం వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, చదువులో ప్రతిభ కనబరిచి, భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. వైద్యాధికారిని తేజస్విని మాట్లాడుతూ ముఖ్యంగా అమ్మాయిలలో హీమోగ్లోబిన్ తక్కువగా ఉంటుందని, కాబట్టి ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, పోషకాలు తీసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ అమ్మాయిలకు సమస్యలు ఎదురైతే వెంటనే షీ టీమ్స్ కు, అధ్యాపకులకు, అధికారులకు గానీ తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు రామ్ మోహన్, అధ్యాపకులు సిహెచ్ భాస్కర్, రవీందర్, శోభన్ బాబు, కత్తెరశాల, జైపాల్ రెడ్డి, కల్పన, అరుణ, శైలజ, సుమలత, స్వప్న, ఏఎన్ఎం డి. తిరుపతి దేవి, ఆశా వర్కర్ రాజేశ్వరితో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి పరిశీలన

-- ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

-- ఎంపీడీవో బాబు

**కమలాపూర్, ప్రభాత వార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని మంగళవారం పరిశీలించిన ఎంపిడివో గుండె బాబు ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా లబ్ధిదారులకు తెలిపాడు. లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయకపోతే, వారి పేరుతో కేటాయించిన ఇండ్లను రద్దు చేయడం జరుగుతుందని ఎంపీడీవో బాబు హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరూ నిర్లక్ష్యం వహించరాదని, ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ పర్యవేక్షణలో ఎంపీడీవో బాబు లబ్ధిదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని అందించాలని, నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చైతన్య, హౌసింగ్ ఏఈ నరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

వాహనదారులు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని ఎం వి ఐ వంశీధర్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎం వి ఐ వంశీధర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్, టాక్సీ లు చెల్లించి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను, కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై నడుపరాదని సూచించారు. వ్యవసాయం కోసం అనుమతి పొందిన ట్రాక్టర్లను రవాణా కోసం వినియోగించవద్దని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి



ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా 6 వాహనాలపై కేసులు నమోదు చేశారు. తనిఖీలలో కానిస్టేబుల్ ప్రశాంత్ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికలను నిర్వహణ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మంగళవారం శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన హ్యాండ్ బుక్ ను చదువుకుని సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఏ!! సందేహాలు ఉన్నా, అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ,



స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను ఎస్ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు తమ స్వీయ పర్యవేక్షణలో విధులు నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, మాస్టర్ ట్రెయినర్లు తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ కు అన్ని వసతులు కల్పించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: రానున్న రంజాన్ పండుగకు ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. రంజాన్ సందర్భంగా జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసులతో జిల్లాలోని అన్ని మసీద్ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ సంఘం ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ రానున్న రంజాన్ సందర్భంగా జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని మసీద్ లు, ఈద్గాల వద్ద ప్రతి రోజు తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, నిత్యం పారిశుధ్య పనులు చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మున్సిపల్, గ్రామపంచాయతీ, సెస్ అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖా ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ఆర్ అండ్ బీ, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు కావాల్సిన మరమ్మత్తు, అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ సరుకులు, సిలిండర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ముస్లింలకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కబ్రస్తాన్లలో భారీ



వృక్షాలను తొలగించాలని, పరిసరాలు శుభ్రం చేయాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, సిరిసిల్లలో స్లాటర్ హౌస్ నిర్మించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సమాచారం అందించాలని పలు మసీద్ కమిటీల అధ్యక్షులు కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలిరాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితేపెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి నేరస్తులకు తప్పకుండా శిక్ష పడేలా కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో ఎలాంటి జాప్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వరంగా పరిష్కరించేందుకు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా జరిగేలా అధికారులు అందరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. .ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ,అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, డిసిర్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి, ఐపిసిఆర్ ఇన్స్పెక్టర్ మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 20, ప్రభాతవార్త**

ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పురపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు..ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రెయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టీ పోల్ లో నమోదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మేర పోలింగ్ బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ అధికారులు, సిబ్బంది, రిజర్వ్ సిబ్బందిని సిద్ధం చేసుకున్నామని వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లో గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, ఎన్నికల విభాగం అధికారులు ప్రవీణ్, మీర్జా ఫసహత్ అలీ బేగ్, అన్సార్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## క్రీడాకారులకు దుస్తులు అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలోమంగళవారం న్యూ వారియర్స్ క్రికెట్ టీమ్ జట్టుకు గ్రామ ఉప సర్పంచ్ టీ షర్టులు మరియు ప్యాంట్లు అందించారు. ఇల్లంతకుంట గ్రామ పురోహితులు ఉప సర్పంచ్ మూగు నాగరాజు శర్మ తన తండ్రి మూగు దామోదర శర్మ జ్ఞాపకార్థంగా ఈ క్రీడ సామాగ్రిని అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ మామిడి రాజు, వార్డు సభ్యులు మామిడి సుశీల, చేరాల వంశీ, అంతటి శ్రీకాంత్, నాయకులు కొట్టె వెంకన్న, ఎర్రోజు రవితేజ, దేవయ్య, న్యూ వారియర్స్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఒగ్గు మధు, జనార్ధన్, నిఖిల్, మహేష్, బాబు, వెంకటేష్, సన్నీ, రాజు, దాసు, మోజెస్, శ్రీకాంత్, హాజరయ్యారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త**



:గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు మంగళవారం పంపిణీ చేశారు. మండల బీజేపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీరామ హెచ్ పి కార్యాలయం ఆవరణలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆడపడుచుల కళ్లలో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మండల వ్యాప్తంగా 270 మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, హెచ్ పి ఏజెన్సీ నిర్వాహకులు దేవదాస్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, గోరంటాల ఉపసర్పంచ్ అంజా గౌడ్, నాయకులు డాక్టర్ సత్యనారాయణ, మోహన్, సత్యనారాయణ, రవీందర్, దేవేందర్ యాదవ్, రాకేష్ లతోపాటు నాయకులు పాల్గొన్నారు.

## శుభోదయ పాఠశాలలో ట్రాఫిక్ రూల్స్,రోడ్ సేఫ్టీ కార్యక్రమం.

**.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ, శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రజనీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పై, రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ రజని మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి 18 సంవత్సరములు నిండి ఉన్న వారే బైక్ నడపాలి అని విద్యార్థులకు సూచించారు. తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని అన్నారు. రోడ్డు పై నడుస్తున్నప్పుడు క్రాస్ చేయాలనుకుంటే జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు క్రాస్ చేయాలని తెలిపారుకరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ ఎం వి ఐ రజిని ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,ఎం వి ఐ రజిని, ప్రిన్సిపల్ మాధవి లత రెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మ శ్రీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# వయోవృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- టి.ఆర్ నగర్‌లో రూ. 1.25 కోట్లతో నిర్మించిన వయోవృద్ధుల సదనం ప్రారంభం
- బైపాస్ రోడ్డులో 'ప్రణం డే కేర్ సెంటర్' ప్రారంభోత్సవం
- తల్లిదండ్రులను నిరక్ష్యం చేసే పిల్లలపై కఠిన చర్యలు తప్పవు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





వయోవృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ అద్వేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వయోవృద్ధుల సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా, స్థానిక టి.ఆర్ నగర్‌లో 1.25 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ వయోవృద్ధుల సదనాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. .. బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రణం డే కేర్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల హక్కులను, బాధ్యతలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం. వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సదనం, ప్రణం డే కేర్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. కన్న తల్లిదండ్రులను విస్మరించే లేదా నిరక్ష ్యం చేసే పిల్లలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వృద్ధాశ్రమానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ. 30 లక్షలు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కోరగా, సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ టి.ఆర్ నగర్‌లో అత్యాధునిక వసతులతో వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని అన్నారు. వయోవృద్ధులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ)బి. రాజ గౌడ్, ఆర్.డి.ఓ మధు సూదన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఇన్చార్జి డి.డబ్ల్యూ.ఓ (డి డి డ్యూ ఓ) కె. రాజ్ కుమార్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

-ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలి

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు జగిత్యాల జిల్లాలో జరగబోయే ఐదు( 5) మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన జగిత్యాల పట్టణంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కౌంటింగ్ హాళ్లు, బ్యారికేడ్లు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల అమరిక, స్ట్రాంగ్ రూమ్‌లు, ప్రవేశ–నిష్క్రమణ మార్గాలను వివరంగా పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల కౌంటింగ్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ పరిశీలనలో జగిత్యాల అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్,, జగిత్యాల మున్సిపల్ కమీషనర్ స్పందన, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరికి సీనియర్ సిటిజన్ల కృతజ్ఞతలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలోని తారకరామ నగర్ లో రూ. 1కోటి 50 లక్షలతో ప్రభుత్వ వృద్ధుల వసతి భవన్, జగిత్యాల పట్టణ బై పాస్ రోడ్ లో డే కేర్ సెంటర్ మంగళవారం ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ కు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవాల సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ పిలువు పత్రిక లను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ భవన్ కు ప్రభుత్వ స్థలం, నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జీ. ఆర్. దేశాయ్, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, ప్రతినిధులు ఎం. డి. యాకూబ్, పబ్బా శివానందం, కండ్ల గంగాధర్, పూసాల అశోక్ రావు, సంజీవ రావు,కరుణ, విజయలక్ష్మి, జిల్లా, డివిజన్, మండలం, గ్రామాల సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కలిసిన ఆర్ఎంపి పిఎంపి నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఆర్.ఎం.పి ,పి.ఎం.పి అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఉప అధ్యక్షులు కార్యదర్శి కార్యవర్గ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్.ఎం.పి ,పి.ఎం.పి సమస్యలు పరిష్కరింపబడేలా చొరవతో పాటు వారికి ప్రతి ప్రోత్సాహం అందించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి సంబంధిత మంత్రి దామోదర రాజనర్సింహా దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.



# జగిత్యాల వార్త



## వైభవంగా మాస శ్రీనివాస కళ్యాణం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంగా స్థానిక మార్కెట్ లో గల శ్రీ శ్రీనివాసాంజనేయ భవాని శంకర దేవాలయం లో స్వామి వారి శ్రవణ నక్షత్రం సందర్భంగా మంగళవారం శ్రీమాన్ నంబి నర్సింహా చిన్ను కౌశక పర్యవేక్షణలో శ్రీనివాస పద్మావతి కళ్యాణం వేద పండితులచే మహోత్సవం మంగళ వారం వైభవంగా నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు. ఆలయ ఈవో సంగెం సురేందర్, ధర్మకర్తలు బాశెట్టి లవకుమార్, గౌరిశెట్టి రాజు,మంచాల గోపాల, కళాశ్రీ గుండేటి రాజు, మాజీ కౌన్సిలర్ బొడ్ల రాజు, బంగ్లా శేఖర్, రాగి వెంకటేశం, అనుమల్ల ఉమాభారతి, మెడిపెల్లి రాజన్న శర్మ, ర్నుద్రగి శశాంక్ మోళి, పరంకుశం శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వంజరి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వంజరి పల్లె గ్రామంలో తెలంగాణ వంజరి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ జగిత్యాల వంజరి సంక్షేమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పాపంక శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించి నోట్ బుక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నూతన వంజరి సంఘం కార్యవర్గం సభ్యులు అధ్యక్షులు ధాత్రిక రాజి రెడ్డి,కార్యదర్శి పాపంక రమేష్,కోశాధికారి లవంగ అశోక్,ఉపాధ్యక్షులు ఆముద రాజారాం,జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్ కార్యవర్గ సభ్యులు,పాపంక రవి,లవంగ మల్లేశం,లవంగ గంగారం,లవంగ లక్ష్మణ్, లవంగ సాయి కృష్ణ,వంజరి కుల సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సిట్ విచారణ అనంతరం తెలంగాణ భవన్ కు చేరుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుకి సంఘీభావం తెలిపి అనంతరం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. రాజకీయ కక్షతో మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పై తప్పుడు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని సుప్రీంకోర్టే స్పష్టంగా పేర్కొని కేసును కొట్టివేసినప్పటికీ, మళ్లీ హరీష్ రావు కి నోటీసులు జారీ చేసి విచారించడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ రాజకీయ కక్షపూరిత దురుద్దేశానికి నిదర్శనమన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఈనెల 25న నిర్వహించనున్న జాతీయ ఓటర్ దినోత్సవం విజయవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకల నిర్వహణపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని బూత్ స్థాయి పోలింగ్ అధికారులు నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్లకు సన్మానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామం, వార్డు స్థాయిలో ఓటరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. 25న కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించే జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఓటు హక్కు, ఓటు ప్రాధాన్యత, ఆవశ్యకతపై తదితర అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, అధికారులు పాల్గొన్నారు.






## రోబోటిక్ శస్త్రచికిత్స చేయించుకోవాలి

**-డాక్టర్ సునీల్ దాచేపల్లి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త;



ఇంజక్షన్స్ చేయడంతో మోకాలి కీళ్ల నొప్పులు పూర్తిగా నయం కావని, మరింత తీవ్రం అవుతుందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. మంగళవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడారు... రోబోటిక్స్ ద్వారా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ విధానంతోనే పూర్తి స్థాయి చికిత్స అందుతుందని, ఫిజియోథెరపీ సమయంలో తక్కువ నొప్పిని కలిగిస్తుందన్నారు. హైదరాబాద్ దేశ వైద్య కేంద్రంగా అవతరించిందన్నారు. నొప్పుల నుండి మెరుగైన, శాశ్వత ఉపశమనం కోసం ప్రజలకు ఏవైనా కీళ్ల నొప్పులు ఉంటే రోబోటిక్ శస్త్రచికిత్స చేయించుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచంలో ప్రతి ఏడాది సుమారు 36 లక్షలుమోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతుండగా, అందులోభారతదేశంలో 3 లక్షలకు పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో మోకాలి మార్పిడికి ఖచ్చితమైన, శాశ్వత పరిష్కారమని తెలిపారు. గత రెండు సంవత్సరాలలో యశోద ఆసుపత్రి 2,300 కంటే ఎక్కువ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించిందన్నారు. వాటిలో 1,000 కంటే ఎక్కువ చికిత్సలు రోబోటిక్స్ ద్వారా నిర్వహించబడిందని తెలిపారు. ఆధునిక రోబోటిక్ మోకాలి శస్త్రచికిత్స ఇప్పుడు నిజంగా అవసరమైన వారికి జీవితాంతం ఉపశమనం అందిస్తుందన్నారు. మోకాలి, కీళ్ల నొప్పులను నిరక్ష్యం చేయవద్దని, ఆర్థరైటిస్‌ను త్వరగా నయం చేయడానికి రోబోటిక్ లేదా నాన్‌రోబోటిక్ సర్జరీలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. ఒకప్పుడు వృద్ధుల వ్యాధిగా పిలువబడే ఆర్థరైటిస్, ఇప్పుడు ముప్పై సంవత్సరాల వయస్సు మధ్యలోనే ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. నిపుణులైనా వైద్యుల అభిప్రాయం ప్రకారం, మారుతున్న జీవనశైలి, ఎక్కువ పని గంటలు, ఊబకాయం, సాంస్కృతిఅలవాట్లు మోకాలి నొప్పుల ప్రధాన కారణంగా చెప్పవచ్చుని పేర్కొన్నారు. సరియైన చికిత్స విధానం ద్వారానే మోకాళ్ల నొప్పులకు శాశ్వత పరిష్కారం చూపవచ్చన్నారు.. ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడాకారుల ఎంపిక : ఎంపీడీఓ విజయ్ కుమార్

చిగురుమామిడి, ప్రభాత వార్త:



సీఎం కప్ క్రీడల నిర్వహణకై గ్రామస్థాయి, మండల స్థాయి పోటీల కార్యాచరణ ప్రణాళిక చేయుటకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి విజయ్ కుమార్ ఆధ్వర్యములో మంగళవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామస్థాయిలో కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖో ఖో పోటీలను పురుషులకు, మహిళలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు సీఎం కప్ వెబ్ సైట్ లింకులో రిజిస్ట్రేషన్ చేసుకొనవలెనన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులకు ఈనెల 21, 22 తేదీలలో క్లస్టర్ స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుంది. క్లస్టర్ స్థాయి క్రీడలలో ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేసి, మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి పావని, సూపరింటెంట్ ఎండి ఖాజా మొయినొద్దీన్, జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, మండల కార్యదర్శి కే సమ్మయ్య, పీడీలు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శి గార్లు సమావేశంలో పాల్గొన్నారు.

## నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే

రామగిరి, ప్రభాతవార్త:

రామగిరి మండలం నాగపల్లి గ్రామానికి చెందిన పొన్నం వినయ్ మంగళవారం మరణించగా అతని పార్థిహ దేహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, వేగోళపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్ తదితరులున్నారు.

## ప్రభుత్వ సలహాదారును కలిసిన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయమంగళవారం హైదరాబాద్ లో ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కవ్వంపల్లి వెంట కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొమ్మ శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

## తిమ్మాపూర్ ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్‌గా షాగుఫ్తా ఫిర్దోస్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



తిమ్మాపూర్ ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్‌గా ట్రైని జిల్లా రిజిస్ట్రార్ షాగుఫ్తా ఫిర్దోస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తిమ్మాపూర్‌లో ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ గా ప్రస్తుతం పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ విజయ పర్యవేక్షణలో ఆమె మూడు నెలల పాటు సబ్ రిజిస్ట్రార్‌గా శిక్షణ తీసుకోనున్నారు. ఇటీవల గ్రూప్ వన్ ఫలితాలలో జిల్లా రిజిస్టర్‌గా ఉద్యోగం సాధించిన షాగుప్త ఫిర్దోస్ కరీంనగర్ జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇక్కడ కూడా మరో మూడు నెలల పాటు శిక్షణ పొందనున్నారు. ఆమెకు కార్యాలయ సిబ్బంది విజయ, మంజుల, అశ్వక్, బేగ్, బలరాములు పూల మొక్కతో స్వాగతం పలికారు.

# కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ విద్యార్థి జాతీయ స్థాయి పోటీలలో అత్యుత్తమ స్థానం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



గణిత శాస్త్రం చాలా కీలకమైనదని, విద్యార్థులకు విజయాలను అందించడంలో విశిష్టమైన పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటు వంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు గణిత శాస్త్రం పట్ల మక్కువ పెంచాలన్నారు. గణిత శాస్త్రంలోని విషయాలను సమచితంగా విద్యార్థులకు తెలియజేయడంతో ఏ పోటీ పరీక్షనైన చాలా సులభంగా ఎదుర్కొంటారని చెప్పారు. గణిత శాస్త్రంతో విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. ఏ విషయమైనా చాలా సులభంగా అర్థం చేసుకోగలుగుతారని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయటానికై పాఠశాల స్థాయిలో అనేక పోటీలను నిర్వహిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ఎంపిక చేయడమే కాకుండా తగినటువంటి శిక్షణ ఇప్పిస్తూ విజయమే లక్ష్యంగా విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ లో పాఠశాలకు చెందినటువంటి ఏ.గౌతమ్(9వ తరగతి), అత్యుత్తమ ప్రతిభ కనబరచడమే కాకుండా జాతీయ స్థాయిలో మొదటి వందమంది విజేతలలో ఉండడం చాలా స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:



జనవరి 21 నుండి 25 వరకు జాతీయ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగనున్న 69 వ యస్. జి. యఫ్. అండర్17 బాల బాలికల జాతీయ స్థాయి జూడో చాంపియన్ షిప్ పటీలకు, బాలుర 90 కిలోల పై విభాగంలో పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి తాటికొండ రణవీర్ రాజ్ రాష్ట్రస్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కె. హన్మంతరవు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్న రణవీర్ రాజ్ ను అదేవిధంగా రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన అభినవ్ సాయిని పారమిత పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాద రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాద్యాయుడు గోపిక్రిష్ణ, సమన్వయకర్త రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు గోలి సుధాకర్, యస్.రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## నిబంధనలు పాటించే వారికి ప్రశంసా పత్రాలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల రవాణా శాఖ ఎంవిఐ కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రత గురించి వివరించారు. అనంతరం డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, రోడ్డు నిబంధనలను క్రమం తప్పకుండా పాటించే పౌరులకు వారి ప్రవర్తనకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని, హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారిని అభినందించాలని అన్నారు. వాహనదారులు బయటకు వెళ్లే టప్పుడు కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు



చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం ఎంత నష్టపోతుందో ఎవరు నివారించ లేనిదని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, బి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆర్యవైశ్య జిల్లా మాజీ అధ్యక్షుడు రాజు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో కొద్ది రోజుల్లో ఎన్నికలు జరగనుండడంతో రాజకీయ పార్టీలలో జోరు ఊపందుకుంది. అందులో భాగంగానే జమ్మికుంట పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నేత, జిల్లా మాజీ అధ్యక్షుడు గతంలో రెండు పర్యాయాలు జమ్మికుంట మున్సిపల్ వార్డులో పని చేసిన చందా రాజు మంగళవారం హుజురా బాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ...రాజకీయంలో అపార అనుభవం ఉన్న ఆర్యవైశ్య నాయకులు చందా రాజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జమ్మికుంట మున్సిపాలిటీలో మరింత బలం పెరిగిందని ఆయన అన్నారు. జమ్మికుంట 30వ వార్డు నుండి వందమందికి పైగా బిఆర్ఎస్ నేతలు చందా రాజుతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలుగా ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చందా రాజు వెల్లడించారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పీఠం పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎర్ర బ్యాడ్జీలతో కార్మికుల నిరసన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో పెట్టిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ కార్మికులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎర్ర రిబ్బన్లు ధరించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ ఆర్టీసీ లో గతంలో ఉన్న యూనియన్లను పునరుద్ధరణ చేయాలని, రిటైర్డ్ కార్మికులందరికి రావాల్సిన బకాయిలను తక్షణమే ఇవ్వాలన్నారు. ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలను కాపాడుతామని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి రెండు సంవత్సరాలకు పైగా అవుతున్నప్పటికి ప్రభుత్వం ఆ మాట మరిచిపోయిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు ఇవ్వకపోవడం వలన ఎంతో మంది రిటైర్డ్ ఉద్యోగులు మానసిక వేదన అనుభవిస్తున్నారని



అన్నారు. రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు పోరాట దినం పాటించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగుల ఆర్టీసీ జేఏసి కన్వీనర్ ఠాకూర్ శివ, దయాల్ సింగ్, సాదుల కిషోర్, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మార్త రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల ప్రభాకర్, వివిఆర్ రెడ్డి, మోటపోతుల అశోక్, ఏవి రాజం, రాజు, రేనా, సుమలత, లక్ష్మి, మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరించిన ప్రణవ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క - సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంగళవారం సమ్మక్క జాతర ఏర్పాట్లను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ, సహకారాలు కావాలన్నా తన దృష్టికి తీసుకొని రావాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు కావలసిన ఏర్పాట్లను చేయడంలో ఎలాంటి అశ్రద్ధ చేయరాదన్నారు. అనంతరం గద్దెల వద్ద సమ్మక్క - సారలమ్మకు బంగారం చెల్లించి మొక్కులు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, దేవాదాయ శాఖ ఉద్యోగులు, సమ్మక్క జాతర కమిటీ పాలకవర్గం పాల్గొన్నారు.

## పీఎం శ్రీ మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థుల ఎక్స్పోజర్ విజిట్

**కమలాపూర్, ప్రభాత వార్త:** పీఎం శ్రీ మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థులు ఎక్స్పోజర్ విజిట్ (అవగాహన పర్యటన/ప్రత్యక్ష అనుభవ పర్యటన) పరిశీలన యాత్రలో భాగంగా వన్డే కిసాన్, భువనగిరి జిల్లాలను మంగళవారం విజిట్ చేశారు. వన్డే కిసాన్ యాత్రలో భాగంగా విద్యార్థులు పురాతన కాలంలో ఉపయోగించిన వ్యవసాయ పరికరాలు, ఆధునిక కాలంలో ఉపయోగించే వ్యవసాయ పరికరాలను ప్రత్యక్షంగా చూశారు. యాత్రలో భాగంగా కుమ్మరి సారే (కుండలు చేయడం), ప్లే హౌస్ లో కూరగాయల సాగు, ఇరిగేషన్ సిస్టం, వరి నాటు వేయడం మొదలగు విషయాలు ప్రత్యక్షంగా చూశారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత ఇంకా వ్యవసాయానికి సంబంధించిన విషయాలు నేర్చుకున్నారు. చివరన కల్చరల్ యాక్టివిటీస్‌లో భాగంగా నృత్యాలు, తాడు లాగడం (తగ్గఫ్ వార్) వంటి కార్యక్రమాలు చేశారని ప్రిన్సిపాల్ జి. అనిత తెలిపారు.






## బిఆర్ఎస్ లో చేరిన మైనార్టీ నేత ముంతాజ్ ఆలీ (జావిద్)

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన ముస్లీం మైనార్టీ నేత ముంతాజ్ ఆలీ (జావిద్) మంగళవారం రాత్రి హుజురాబాద్ బిఆర్ఎస్ శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో 100 మందితో చేరారు. కొత్తపల్లి ప్రాంతంలో నబీ సాబ్ కుటుంబానికి చెందిన వ్యక్తి జావిద్ కావడంతో ఆ వార్డులో 300 పైచిలుకు మైనార్టీ ఓట్లు ఉండగా ఆ ప్రాంత వాసులకు అన్ని కష్టసుఖాల్లో చాలా సంవత్సరాలుగా చేదోడుగా ఉంటూ సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన జావిద్ కుటుంబం నుండి మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి జావిద్ రావడం పట్ల ముస్లీం కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కొత్తపల్లి ప్రాంతం నుండి మైనార్టీ నాయకుడు జావిద్ బిఆర్ఎస్ లో చేరడం వల్ల తమ పార్టీకి మరింత బలం చేకూరినట్లు అయిందని, జావిద్ ను గెలిపించుకుంటామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పింగిళి రమేష్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఫిర్యాదుల పెట్టెను వినియోగించుకోవాలి




**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** విద్యార్థులు ఫిర్యాదుల పెట్టెను వినియోగించుకోవాలని హుజురాబాద్ డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్నేహిత ఫేస్ - 2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు విద్యార్థులకు గుడ్ టచ్... బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని, ఫిర్యాదుల పెట్టెను తప్పక వినియోగించుకోవాలని సూచించారు. సమస్యలు ఉంటే నిర్భయంగా చీటీలు రాసి ఫిర్యాదుల పెట్టెలో వేయాలని, రాసే వారి పేర్లను పొందుపరచాల్సిన అవసరం లేదని, ఫిర్యాదులు అందిన వెంటనే షీ టీం సిబ్బంది తప్పక స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తులసిదాస్, ఎంఈవో శ్రీనివాస్, ఎస్ఐ యూనస్ ఆలీ, ఐసిడిఎస్ అధికారిణి రమ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ భూమి రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సునీత, పాఠశాల, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలి

### -అదనపు కలెక్టర్ డి.వేణు

### -రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రంజాన్ మాసం ఏర్పాట్లపై ఆర్డీఓ బి.గంగయ్య, సురేశ్‌లతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండలాల్లో , గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. హోటళ్ల 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మస్జిద్ సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలలో 20262027 ప్రవేశాల పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్, తహశీల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫక్రుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిపై ఎంపీడీఓ సమీక్ష

### జాతర ఏర్పాట్లుతాగునీరు, పన్నుల వసూళ్లే లక్ష్యంగా ఆదేశాలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**



జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ పద్మజ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అబ్బాపూర్, తేలుకుంట గ్రామాల్లో జరిగే సమ్మక్కసారలమ్మ జాతరకు పారిశుద్ధం, తాగునీరు,విద్యుత్ దీపాల ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి కలగకుండా లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని వేగవంతం చేస్తూ,గృహ నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్సులు వెంటనే జారీ చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీల్లో 100శాతం పన్నుల వసూలు,ఆన్‌లైన్ ఎంట్రీలు పూర్తి చేయాలని,ప్రతి నెలా 26 లోపు మాస్ డేటా ఎంట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు.నర్సరీల నిర్వహణ,ఉపాధి హామీ పనులు,గ్రామ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు.పారిశుద్ధంలో భాగంగా విజిబుల్ క్లీనింగ్ చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీఓ శేషయ్య సూరి,ఏపీఓ సదానందం,మిషన్ భగీరథ ఏఈ, హౌసింగ్ ఏఈ,పంచాయతీ

## అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

### ఏర్పాట్లపై ఆర్జీ1 జీఎం లలిత్ కుమార్ సమీక్ష

### జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పరేడ్, సాంస్కృతిక ప్రదర్శనలు

**గోదావరిఖని,ప్రభాత వార్త:**



రామగుండం రీజియన్1 పరిధిలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, అట్టహాసంగా నిర్వహించాలని ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ విభాగాల అధికారులతో వేడుకల ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే పరేడ్‌లో మార్చ్ పాస్ట్, దేశభక్తిని చాటేలా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించేలా ఉండాలని సూచించారు. వేడుకలకు వచ్చే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా వివిధ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం కె. చంద్రశేఖర్, ఏరియా వర్క్‌షాప్ డీజీఎం చంద్రశేఖర్, ప్రాజెక్ట్ అధికారి డి. రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డీజీఎం కర్ర, సివిల్ డీజీఎం వరప్రసాద్, అధికారులు శ్రావణ్ కుమార్, హన్మంత రావు, వీరారెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖోలో ఆదరగొట్టిన పెద్దపల్లి జిల్లా టీం

### 2వ స్థానం కైవసం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



రాష్ట్ర స్థాయి ఖోఖోలో పెద్దపల్లి జిల్లా సబ్ జూనియర్ ఖోఖో టీం అదరగొట్టింది. మొదటిసారిగా అసోసియేషన్ ఏర్పడిన తర్వాత సీనియర్స్ రాష్ట్ర స్థాయి ఖోఖో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో సబ్ జూనియర్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా టీం 2వ స్థానం కైవసం చేసుకుంది. నారాయణపేట జిల్లాలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ సెమి ఫైనల్‌లో మహబూబ్‌నగర్ టీంపై గెలిచి, ఫైనల్లో ఆదిలాబాద్ వర్సెస్ పెద్దపల్లి టీం తలపడింది. ఈ రెండు జట్ల మధ్య పోటీ హోరాహోరీగా జరిగింది. ఈ పోటీలో పెద్దపల్లి జిల్లా రెండో స్థానాన్ని దక్కించుకుంది. పెద్దపల్లి జిల్లా నూతన అసోసియేషన్ గా ఏర్పడిన సంవత్సరం తిరగ ముందే జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో గెలుపొందడం జరిగిందని ఖోఖో సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.లక్ష్మణ్, డాక్టర్ వేల్పుల కుమార్ తెలిపారు. ఈ విజయానికి పెద్దపల్లి జిల్లా ఖోఖో సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తామని ఆభావం వ్యక్తం చేశారు. జిల్లా టీం రెండవ స్థానం సాధించడం పట్ల ఖోఖో సంఘ సభ్యులు జాయింట్ సెక్రట, సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వేల్పుల సురేందర్, ఉపాధ్యక్షులు డాక్టర్ భూపెల్లి నారాయణ, ప్రసాద్, షఫీ, సంధ్యారాణి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కిష్టయ్య, కోచ్ గణేష్ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# పెద్దపల్లి వార్త



## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచేది వార్త పత్రిక

### -వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసిల్దార్

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో వార్త జాతీయ దినపత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను తహసిల్దార్ ధీరజ్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు నిలిచి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అదేవిధంగా ఎవరికి భయపడకుండా నిజ నిజాలను నిర్భయంగా రాస్తూ మంచి కథనాలతో ముందుకు పోవాలని సమాజంలో జాతీయ దిన పత్రిక వార్త కు మంచి గుర్తింపు ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ పుప్పాల స్వప్న శంకర్,ఓదెల గ్రామ ఉపసర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్, ఓదెల మండల వార్త విలేఖరి చెరుకు శంకరయ్య, పోత్కపల్లి మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్ వార్డు సభ్యులు రాపల్లి రాజయ్య, మాజీ వార్డు సభ్యులు మీనుగు సంతోష్ నాయకులు అజ్జు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర్లకు ఇబ్బంది లేకుండా చర్యలు

### -ఎమ్మెల్యే విజయరమణారావు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



మండలంలోని నీరుకుల్ల శ్రీ రంగనాయక స్వామి దేవాలయం వద్ద మానేరు తీరంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు వసతి, మంచినీరు, స్నానపు ఘట్టాలు, దేవతల గద్దెల క్యూ లైన్ల ఏర్పాట్లను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పరిశీలించారు. జాతర ప్రదేశం వరకు 1 కోటి రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. నీరుకుల్లా తో పాటు నియోజకవర్గంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, జాతర కమిటీ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హన్మాజీపేటలో ట్రాన్స్ ఫార్మర్ కు మరమ్మత్తులు

**వేములవాడ రూరల్, ప్రభాతవార్త:**విద్యుత్ ప్రమాదాలు జరగకుండా, ఇనుప స్థంభాలను తొలగించి వాటిస్థానంలో వేములవాడ రూరల్ సెస్ అధికారులు సిమెంట్ స్థంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం హన్మాజీపేట గ్రామంలోని బస్టాండ్ దగ్గర ఎన్నో ఏళ్ల క్రితం ఇనుప స్థంభాలతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మరమ్మత్తులు చేపట్టారు. ఇనుప స్థంభాలను తొలగించి, సిమెంట్ స్థంభాలతో ప్రమాదానికి గురికాకుండా ట్రాన్స్ ఫార్మర్ ను తిరిగి ఏర్పాటు చేశారు. ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు చేయాలని కోరడంతో, వెంటనే పనులు చేపట్టిన వేములవాడ రూరల్ సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, సెస్ ఏఈ రాకేష్ రెడ్డిలకు హన్మాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లైన్ ఇన్ స్పెక్టర్ రమేష్, హెల్పర్ దేవరాజులను గ్రామ పంచాయితీ పాలకవర్గం అభినందించారు.

చొప్పదండి వార్త

# అభివృద్ధి నిరోధకంగా మారుతున్న కాంగ్రెస్ బీజేపీ కిసాన్ మోర్చా

**రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త,

పేదలకు 100 రోజులుగా ఉన్న ఉపాధి హామీ పనిని 125 రోజులకు పెంచుతున్న విబిజీ రాంజీ ఉపాధి చట్టాన్ని వ్యతిరేకిస్తు కాంగ్రెస్ పార్టీ పేదల అభివృద్ధికి నిరోధకంగా మారిందని బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు . చొప్పదండి మండలంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు 25 రోజులు పని దినాలు పెంచడమే కాకుండా బయో మెట్రిక్ అటెండెన్స్ తో పేదలకు అందించవలసిన కూలిని కచ్చితంగా 15 రోజులలో అందేలా కూలీల జీవన ప్రమాణాలు పెంచేలా చేసిన విబిజి రాంజీ చట్టాన్ని చేస్తు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పేదల పక్షపాతిని నిరూపించుకున్నదని కృష్ణారెడ్డి పేర్కొన్నారు యూపీఏ ప్రభుత్వ



హయాంలోని 2004 నుంచి 2014 వరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం లక్ష 90 వేల కోట్లు కేటాయిస్తే నరేంద్ర మోడీ సర్కార్ 2014 నుంచి 2024 వరకు 8 లక్షల కోట్ల రూపాయలు ఉపాధి హామీపై ఖర్చు పెడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీని ఉద్యమంలా నడుపుతున్న ఘనత మోడీ సర్కార్ ధని ప్రశంసించారు. ఇప్పుడు విబిజీ రాంజీ చట్టంతో ఉపాధి హామీ పథకానికి ఏటా 86 వేల కోట్లకు బదులుగా 1,50,000 కోట్ల రూపాయలు నిధులు పెంచారని తెలంగాణకు కూడా ఏటా 340 కోట్లు ఉపాధి హామీ నిధులు అధికంగా కేంద్రం ఇవ్వబోతుందని వి బి జి రామ్ జి తో తెలంగాణ సహ దేశంలోని అన్ని రాష్ట్రాలలోని గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఉపాధి లభించడంతోపాటు ఆదాయం పెరుగుతుందని గ్రామాలలో మౌలిక వసతులు పెరుగుతాయని, నీటి నిల్వ వసతుల పెరుగుదలతో భూగర్భ జలాలు పెరుగుతాయని దేశమంతా వీబీజీ రాంజీ కార్యక్రమాన్ని సమర్థిస్తుంటే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం శోచనీయమని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, తాజా మాజీ ఎంపిటిసిలు గొల్ల గట్టయ్య తోట కోటేష్, చిట్యాల పెల్లి ఉపసర్పంచ్ బాలు, మాజీ ఉపసర్పంచ్ లు విలాసాగారం అంజయ్య, బైరగోని కిట్టు గౌడ్, కుక్కల అంజయ్య ,దామెర మధుసూదన్ రెడ్డి, కొమ్ము రమేష్, ఎల్ల సురేష్,పురం శెట్టి సతీష్, , తాళ్లపల్లి రవి, రాపల్లి శ్రీనివాస్, ముదిగంటి దుశాంత్ రెడ్డి, చాతర్ల శ్రీనివాస్, సాదుల రమేష్, దయ్యాల శేఖర్‌పాల్‌జీ వెంకటరమణ గుండె వెంకటేష్, గాండ్ల వేణు సింగసాని కనకయ్య, ఊకంటి రాజకుమార్ రెడ్డి, సముద్రాల శంకర్, బద్దెనపల్లి లచ్చయ్యమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఒలుగొత్తుల సురేష్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని రాబోవు చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో మనుపాటి మల్లేశం, ఒలుగొత్తుల నరసయ్య, ఇరిశెట్టి సునీల్, మావురపు అజయ్ ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, వల్లాల కృష్ణహరి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్, రాజన్నల తిరుపతి, బండారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత భద్రత పథకాలపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నాకొండ గ్రామంలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వాలంటరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఎన్.జి.ఓ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలైన పీఎం ఎస్బి వై ,పి ఎం జె జె బి వై, ఎస్ ఎస్ వై, ఏపీ వై, పి పి ఎఫ్, ఎన్ పి ఎస్, పి యం జె డి వై పథకాలు మరియు పొదుపులు ,లోన్ లు, అన్‌క్లెయిమ్ డిపాజిట్లు , సైబర్ నేరాలు, 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కల్పించారు.18 నుంచి 70 సంవత్సరాల వయసులోపు బ్యాంక్ ఖాతాదారులు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అనంతరం 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి మండల సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మీ భూమయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆర్నాకొండ బ్రాంచి మేనేజర్ శర్వాణి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చొప్పదండి బ్రాంచి అసిస్టెంట్ మేనేజర్ వేద ప్రకాష్, రామడుగు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు జెట్టిపల్లి అనిల్ కుమార్, ఒ. రేణుక, ఈ ప్రవీణ్ కుమార్, సి ఏ లు ,మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక పోరుకు భారీగా దరఖాస్తులు

**అధికార పార్టీ నుండి ఆశావాహుల దరఖాస్తులు**

చొప్పదండి ప్రభాతవార్త,



పురపాలక పోరుకు ఎన్నికల సంఘం షెడ్యూలు ప్రకటించనున్న నేపథ్యంలో పురపాలక పోరులో నిలిచేందుకు అధికార పార్టీ నాయకులనుండి భారీ స్థాయిలో దరఖాస్తులు కుప్పలు తిప్పలుగా వస్తున్నాయి ఈ మేరకు పార్టీ ఆదేశాల మేరకు అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని అధిష్టానం సూచించడంతో పోరులో నిలిచే ఆశావాహులు దరఖాస్తులను చేసుకుంటున్నారు చొప్పదండి పురపాలక సంఘంలో 14 వార్డులు ఉండగా రిజర్వేషన్లను ఎన్నికల సంఘం ప్రకటించడంతో అభ్యర్థులు వారి అనుకూలత కలిగిన వార్డులలో దరఖాస్తులు చేసుకుంటున్నారు కొందరు నాయకులు భార్య భర్తలు ఇద్దరు ఉంటే వేరువేరు వార్డుల్లో దరఖాస్తులు సమర్పిస్తున్నారు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చెందులకు దరఖాస్తులను అందజేస్తున్నారు పలువురు నాయకుల సమక్షంలో దరఖాస్తులను అందజేస్తున్నారు కొందరు నాయకులు పార్టీలో సేవలు అందించకుండా అధికార పార్టీ కావడంతో వారు కూడా స్వచ్ఛందంగా దరఖాస్తులు చేసుకుంటున్నారు ఈ దరఖాస్తు గడువును ఈనెల 22 సాయంత్రం 6 గంటల వరకు పొడిగించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు లు తెలిపారు అధికార పార్టీ నుండి పార్టీ టికెట్లు ఆశిస్తున్న ఆశావాహుల సంఖ్య రోజుకు పెరుగుతుంది ఆశావాహులను బుజ్జగించే ప్రయత్నంలో కొందరు నేతలు బిజీగా ఉన్నారు మరో రెండు రోజుల గడువు ఉండడంతో మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం లేకపోలేదు ఇప్పటివరకు 14 వార్డులకు 100కు పైగా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు మరో రెండు రోజుల్లో మరో 100 పైగా దరఖాస్తుల వచ్చే అవకాశం లేకపోలేదు అధికార పార్టీలోనే పోటాపోటీగా పార్టీ టికెట్ల కోసం పోటీపడుతున్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు ఉచిత కంటి పరీక్షలు

మల్యాల/ ప్రభాతవార్త



జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమం, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆధ్వర్యం లో మంగళవారం మల్యాల మండలం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా మల్యాలలోని బాలుర, ముత్యంపేట ప్రభుత్వ పాఠశాల తో పాటు తాటిపల్లి లో బాలికల గురుకుల పాఠశాలల్లో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల లోని 329 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం వున్న 24 మంది విద్యార్థులను గుర్తించినట్లు కంటి వైద్యులు తిరుపతి తెలిపారు, దృష్టిలోపం కలిగిన వారికి త్వరలో జిల్లా అంధత్వ నివారణ సమితి ద్వారా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో ముత్యంపేట సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఆర్ బి ఎస్ కే వైద్యులు స్వాతి, శ్రవణ్, నేత్రాధికారి తిరుపతి, శ్రీలత, రవళి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో జంతు గణనకు సర్వే ప్రారంభం

మల్యాల/ ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ ( ఏ ఐ టి ఈ) సర్వే కార్యక్రమం మంగళవారం మల్యాల మండలం లో ప్రారంభమైంది, అటవీ ప్రాంతంలో శాకాహార మాంసాహార, జంతువుల గణన తోపాటు ఫారెస్ట్ లో వివిధ రకాల మొక్కలు,గడ్డి, చెట్లు, సూర్యరశ్మి పడే ప్రాంతాలు తదితర అంశాలపై కేంద్రం లెక్కలు తీస్తుంది, ఈ మేరకు కొడిమ్యాల రేంజ్ పరిధిలోని మల్యాల మండలం ఓబులాపూర్ సెక్షన్ పరిధిలోని మద్దుట్ల, ఓబులాపూర్ గ్రామాలలో సెక్షన్ అధికారి రత్న ,బీట్ అధికారి వసీముద్దీన్ ఫారెస్ట్ సిబ్బంది సర్వే నిర్వహించారు,ఈ సందర్భంగా 2 కేఎం ట్రాన్సిట్ లైన్ నిర్వహించి శాఖాహార జంతువులు వెజిటేబుల్ అంశాలపై నమోదు చేశారు, మొత్తం ఆరు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో శాఖాహార, మాంసాహార జంతువుల గుర్తింపు నమోదుపై మూడు రోజుల వ్యవధిలో సర్వేలు జరపనున్నారు

## కొండగట్టు అంజన్న ఆలయంలో సమ్మక్క భక్తుల రద్దీ

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో మంగళవారం భక్తుల తాకిడి పెరిగింది, సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులు వేల సంఖ్యలో కొండగట్టు అంజన్న దర్శనానికి కొండపైకి చేరుకోవడంతో, తెల్లవారుజాము నుండే ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది, అంతేకాకుండా శ్రీ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ లైన్ లో నిండిపోయి ఆలయ పరిసరాలలో బారులు తీరారు, వాహన రద్దీ పెరిగి పార్కింగ్ వద్ద భారీగా వాహనాల నిలిచిపోగా, అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, రమణారెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు క్రమబద్ధ కరించారు, సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులు ఆనవాయితీగా కొండగట్టు అంజన్న దర్శనానికి రావడం వల్ల అంజన్న కొండలు భక్తులతో నిండిపోయాయి,

# ప్రజా పాలనలోనే పేదల సంక్షేమం

పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

ధర్మారంలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



ప్రజా పాలనలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన 106 మంది లబ్ధిదారులకు రూ.కోటి విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,71 మంది లబ్ధిదారులకు రూ.23లక్షల 86 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వ పథకాలను రద్దు చేయకుండా పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేస్తుందన్నారు. గత పది ఏళ్లలో ప్రజలకు 10 రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులను ఇచ్చి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన కార్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు. నిరుపేదలకు పక్కా ఇంటి నిర్మాణం కోసం పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. స్థలం లేని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించి ఇస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గం లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్మాణం కోసం రూ. 200 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు సైతం ఇంటర్నేషనల్ స్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. కోనరావుపేట మండలంలో త్వరలోనే 35 ఎకరాల్లో ప్రభుత్వ పరంగా అభివృద్ధికి శ్రీకారం చుడుతామన్నారు. మండల పరిధిలో ప్రభుత్వ భూముల సర్వే చేసి విస్తీర్ణంపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మండలంలోని బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ప్రభుత్వం నిధుల మంజూరు చేయనున్నారన్నారు. మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,తాహసిల్దార్ వరలక్షి ్మ, ఎంపీడీవో స్నిగ్ధ, డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, ఏఎంసి డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.




## వీఆర్ఏలను గుర్తించాలని
# ప్రభుత్వ విప్‌కు వినతి

**కోనరావుపేట, ప్రభాతవార్త:**



మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 61ఏండ్ల పైబడిన వీఆర్ఏలను గుర్తించాలని కోరారు. ఈమేరకు ధర్మారం గ్రామంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ 10వేలకు పైగా వీఆర్ఏలను జి.ఓ. 81, 85 ప్రకారం జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్, ఆఫీస సబార్డినేట్‌గా రెగ్యూలైజర్ చేస్తూ జారీ చేశారన్నారు. ఇంక వీఆర్ఏలలో 55 నుండి 61 సంవత్సరాల పైబడిన వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. కారుణ్య నియమాలు చేపట్టి తమకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. ఇక్కడ వీఆర్ఏలు తోట మల్లయ్య, శంకరయ్య, లక్ష్మిరాజం, నాంపెల్లి, దేవయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

# అందరి చూపు బిసి జనరల్ వార్డుల వైపే

– మున్సిపల్ చైర్మన్ బిసి జనరల్ కావడంతో

పెద్ద తలలను దింపేందుకు ప్రయత్నాలు

– 8, 15, 16, 21, 24 వార్డుల నుంచి గెలిచిన వారికే చైర్మన్ అయ్యే అవకాశం

– ఎత్తుకు పై ఎత్తు వేస్తున్న అన్ని పార్టీలు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బిసి జనరల్‌కు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసింది. వేములవాడ మున్సిపల్‌లో మొత్తం 28 వార్డులు ఉన్నాయి. ఇందులో ఐదు వార్డులు బిసి జనరల్‌కు కేటాయించాయి. ఈ వార్డుల్లో గెలిచే అభ్యర్థులు మున్సిపల్ చైర్మన్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బిసి జనరల్ మహిళా కంటే బిసి జనరల్‌లోనే ఎక్కువ పోటీ నెలకొంటోంది. బిసి జనరల్ కావడంతో మళ్లీ మహిళను చైర్మన్‌గా చేయడం కంటే బిసి జనరల్‌లో బలమైన అభ్యర్థులను దింపి గెలిపించుకుంటే అందులో గెలిచిన వారినే చైర్మన్ చేయడం వలన మహిళల కంటే పురుషులతోనే పాలనకు అనుకూలంగా ఉంటుందని అన్ని పార్టీలు ఆలోచిస్తున్నాయి. ఇదే ఆలోచనతో అన్ని పార్టీలు 8, 15, 16, 21, 24 వార్డుల్లో బలమైన అభ్యర్థులను దింపడానికి ఎత్తుకు పై ఎత్తు వేస్తున్నారు. ఈ వార్డుల్లో గెలిచిన వారే చైర్మన్ అయ్యే అవకాశం ఉండటంతో పెద్ద పెద్ద తలలు రంగంలోకి దిగుతున్నాయి. కోటి రూపాయలు ఖర్చు పెట్టడానికైనా వెనుకాడకుండా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నాయి. సిట్టింగ్ అభ్యర్థులే కాక కొత్త రాజకీయాల్లోకి రావాలనుకునే వారు ఈ వార్డుల వైపే మొగ్గు చూపుతున్నారు. ఇండిపెండెంట్ కంటే పార్టీ టికెట్ వస్తే గెలుపు సునాయాసం అవుతుందని పార్టీల నేతల వద్ద అనుయాయులు, కుల బాంధవులతో నేతల వద్ద టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వార్డులలో అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఒక్కో వార్డు నుంచి ఐదు నుంచి పది మంది టికెట్లు కావాలని రావడంతో నాయకులు తలలు పట్టుకుంటున్నారు. టికెట్ల కేటాయింపు పార్టీ నేతలకు పెద్ద తలనొప్పిగా మారింది. రిజర్వేషన్లు ఖరారైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా వార్డులలో అభ్యర్థులను అధికారికంగా ప్రకటించలేదు. వేములవాడ మున్సిపల్‌లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మధ్య త్రిముఖ పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. అన్ని పార్టీలు బలమైన అభ్యర్థులను బరిలోకి దింపేందుకు వ్యూహాలకు పదును పెడుతున్నారు. ప్రతి పార్టీ రహస్య సర్వేలను ఇప్పటికే చేపట్టింది. సర్వే ఆధారంగానే టికెట్లు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అదే విషయాన్ని ఆశావాహులకు చెబుతున్నారు. టికెట్ తనకే వస్తుందని ఆలోచనతో కొంత మంది అభ్యర్థులు వార్డులలో ప్రచారాన్ని మొదలు పెట్టారు. మొత్తానికైతే బిసి జనరల్ కేటాయించిన ఐదు వార్డుల నుంచి చైర్మన్ అభ్యర్థిగా ఎంపికయ్యే అవకాశం ఉన్నందున ఆ వార్డులలో ఆశావాహులు ఎవరికి వారే ఇప్పటి నుంచే డబ్బు ఖర్చు పెడుతూ ఓటర్లను ఆకర్షించేందుకు పావులు కదుపుతున్నారు.

# మార్కండేయ నగర్ భావన ఋషి సంఘం అధ్యక్షులుగా దూస రఘు ఎన్నిక

**వేములవాడ టౌన్, ప్రభాతవాడ:**



వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ భావన ఋషి సమాజ సేవా సంఘం అధ్యక్ష ఎన్నికలు మంగళవారం నిర్వహించగా సాధారణ ఎన్నికలను తలపించాయి. మార్కండేయ నగర్ సంగం లో 326 ఓట్లు ఉండగా సంఘం అధ్యక్ష స్థానానికి దూస రఘు, మద్దిరాల నరేష్ లు పోటీపడ్డారు.దీంతో ఎన్నిక అనివార్యం కాగా ఎన్నికల అధికారులుగా బూర సదానందం, జిందం బాలకిషన్, మహేష్, ఈగ శ్రీనివాసు లు వ్యవహరించగా ఓటింగ్ పద్ధతిన ఎన్నిక నిర్వహించారు. మొత్తం 326 ఓట్లకు గాను 257 ఓట్లు పోలయ్యాయని ఎన్నికల అధికారులు తెలిపారు. ఇందులో దూస రఘుకు 168, మద్దిరాల నరేష్ కు 89 ఓట్లు రాగా, 79 ఓట్ల రఘు గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీనితో రఘు కార్యవర్గం సభ్యులు సంఘం సభ్యులు సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి అందరి సహకారంతో కలిసికట్టుగా పనిచేస్తానని, తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు మాజీ ఆధిక్యంతో కౌన్సిలర్ గూడూరు మధు లక్ష్మీ బలపరిచిన అభ్యర్థి రఘు గెలుపొందడంతో కాలనీలో సంబరాలు నిర్వహించి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ భావన ఋషి సమాజ సేవా సంఘం అధ్యక్ష ఎన్నికలు మంగళవారం నిర్వహించగా సాధారణ ఎన్నికలను తలపించాయి. మొత్తం మార్కండేయ నగర్ లో పద్మశాలిలకు 326 ఓట్లు ఉండగా సంఘం అధ్యక్ష స్థానానికి దూస రఘు, మద్దిరాల నరేష్ లు పోటీపడ్డారు

# జవాన్‌గా ఎంపికై గిరిజన బిడ్డ

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండలం మనాల గ్రామ పరిధిలోని బడి తండా గ్రామ పంచాయతీకి చెందిన బనోత్ సారిత తండ్రి గజాన్, భారత సరిహద్దు భద్రతా దళం బి స్ ఫ్ లో జవాన్‌గా ఎంపికై గిరిజన బిడ్డగా దేశ సేవలో అడుగుపెట్టడం జిల్లాలోని అందరికీ గర్వించదగ్గ విషయంగా నిలిచింది.సరైన కోచింగ్, నిరంతర కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పంతో ఒక గిరిజన యువతి ఈ ప్రతిష్టాత్మక విజయాన్ని సాధించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. గ్వాలియర్, మధ్యప్రదేశ్‌లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ప్రస్తుతం ఉత్తర బెంగాల్ సిలిగురిలో విధులు నిర్వహి స్తున్నట్లు



తెలిపారు.బనోత్ సారిత సాధించిన ఈ విజయం గిరిజన యువ తకు, ముఖ్యంగా యువతులకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఆమె విజయం బడి తండా గ్రామానికి మాత్రమే కాకుండా మొత్తం రాజన్న సిరి సిల్ల జిల్లాకు గర్వకారణంగా మారిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ యువజన సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయక్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లల కలలు, ఆశయాలకు అండగా నిలబడితే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. దేశ సేవలో అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న బనోత్ సారితకు యువజన సంఘం తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

– అమ్మవారిని దర్శించుకున్న 40వేల మంది భక్తులు

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ధి పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ధి పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ధి పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. దాదాపు 40వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారని ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పెరుగుతున్న ఆశావాహులు




### జనరల్ స్థానాల్లో పోటీకి సిద్ధమంటున్న పలువురు నాయకులు

మంథని ప్రభాతవార్త;

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో రోజురోజుకు ఆశావహుల సంఖ్య పెరుగుతుంది. మంథని మున్సిపల్ పరిధిలోని 13 వార్డుల్లో రిజర్వేషన్ ప్రకటించిన అనంతరం ఎన్నికల్లో పోటీ చేసేవారు తమ భవితవ్యాన్ని తేల్చుకోవడం కోసం వారికి అనుకూలమైన స్థానాల్లో ఇప్పటి నుండి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. 13 వార్డులకు గాను 3, 5,13 వార్డు లు జనరల్ స్థానాలకు కేటాయించ గా ఆ మూడు వార్డుల లో పోటీ చేయడానికి చాలామంది ఆశావహులు సిద్ధపడుతున్నారు. రిజర్వేషన్ల అనంతరం కేటాయించిన వార్డుల్లో జనరల్ అభ్యర్థులు వారి భవితవ్యం కోసం తప్పనిసరి జనరల్ స్థానాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనితో జనరల్ స్థానాలు గా కేటాయించిన వార్డుల పైన పోటీ నెలకొంది. మంథని మున్సిపల్ చైర్మన్ స్థానం బీసీ జనరల్ కు కేటాయించడం తో. చైర్మన్ స్థానానికి పోటీపడే వారు వారికి అనుకూలంగా ఉన్న వార్డుల్లో రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో వారు జనరల్ స్థానాల వైపు పోటీకి మొగ్గు చూపెడుతున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నుండి పోటీ చేసే



అభ్యర్థులు టికెట్ల కోసం పార్టీ అధిష్టానం మద్దతు కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసుకున్నారు. మంగళవారం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పుట్ట మధు తన నివాసంలో మున్సిపల్ చైర్మన్ తో పాటు 13 వార్డులకు బరిలో ఉండే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఇదిలా ఉండగా మంథని మున్సిపల్ లో పోటీ చేయడానికి ఈ ప్రాంతానికి చెందిన వారు ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు తిరిగివచ్చి తాము సైతం మున్సిపల్ బరిలో ఉంటామని వారికి అనుకూలంగా ఉన్న వార్డు ల లో ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే మంథనిలో రాజకీయ వేడి మొదలైంది. నోటిఫికేషన్ తర్వాత ఇది మరింత ఎక్కువగా మారే అవకాశాలు ఉన్నాయి.

## నివాళి అర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో నివాసముండే కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న మామ నరెద్ది వెంకటి అనారోగ్యంతో మంగళవారం మతి చెందాడు. వెంకటి పార్థివ దేహాన్ని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ సందర్శించి, నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనం రామచంద్ర రావు, మాజీ సర్పంచ్ బివి స్వామి గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గొర్రె నరేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ వీరగోని లక్ష్మణ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోగరి లింగయ్య, అడ్డూరి ప్రవీణ్, దుబాసి రంగయ్య తదితరులున్నారు.

## మైదంబండలో ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరానికి విశేష స్పందన

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో సర్పంచ్ బియ్యాని శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సన్ రైజ్ ఆసుపత్రి వైద్య బందం గ్రామంలో ఈ వైద్య శిబిరం నిర్వహించగా గ్రామంలోని 200 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు బిపి, షుగర్, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు బియ్యాని పద్మ రాజబాబు, పందుల పద్మ భాస్కర్, బియ్యాని సౌందరయ్య నరేష్, కలవేన నవలోక శంకర్, జక్కుల చంద్రమోళి, దార శంకర్, రేకుంట్ల దివ్య రాణి రాజు, పెద్దమ్మల గట్టు స్వామి తదితరులున్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

మాజీ వికలాంగుల నెట్వర్క్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి

అనంతుల నాగరాజు

ముత్తారం, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ వికలాంగుల నెట్వర్క్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి అనంతుల నాగరాజు కోరారు. సమాజంలో వికలాంగులు ఆర్థిక, సామాజిక వివక్షతకు గురవుతున్నారని, ఇప్పటికీ ఆ వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. గత పాలకుల నిరక్ష్యంతో వికలాంగులు ఇంటికే పరిమితమయ్యారని, ప్రస్తుత ప్రభుత్వం జాలితో కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ దివ్యాంగుల అభ్యున్నతికి కృషి చేయాలి కోరారు. ఉచిత బస్సు సౌకర్యంతోపాటు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకంలో 5శాతం తగ్గకుండా వికలాంగులకు అవకాశం ఇవ్వాలని, అదేవిధంగా వికలాంగుల కోసం ఉన్న ప్రతి జీవోపై దివ్యాంగులకు అవగాహన కల్పించాలని కోరారు.

## క్రికెట్ ట్రోఫీ పారుపల్లి జట్టు కైవసం

-రన్నర్గా ముత్తారం జట్టు ముగిసిన క్రికెట్ ఛాంపియన్ షిప్ ట్రోఫీ

ముత్తారం, ప్రభాతవార్త:




సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముత్తారం మండల ంద్రంలోని జరిగిన క్రికెట్ ట్రోఫీని పారుపల్లి జట్టు కైవసం చేసుకుంది. ఆర్గనైజర్స్ కుక్కల చందు, మల్యాల దేవేందర్, బాలసాని రాజ్కుమార్, సాతిని రాష్, అలువోజు రాష్, ముసుకుల దేవేందర్ వ్యవహరించిన ఈ పోటీలు మంగళవారం ముగిశాయి. ఫైనల్స్లో పారుపల్లి జట్టు, ముత్తారం జట్లు తలపడగా, రారీగా పోటీ సాగింది. ఈ మ్యాచ్లో ముత్తారం జట్టుపై పారుపల్లి జట్టు విజయం సాధించింది. ముగింపు కార్యక్రమానికి ముత్తారం సర్పంచ్ సుదాటి రవీందర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం ఎస్ఐ ఎన్.రవికుమార్ హాజరై విన్నర్ పారుపల్లి జట్టుకు రూ.20వేల నగదు బహుమతి, రన్నర్ ముత్తారం జట్టుకు రూ.10వేల నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, అడవీ శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్, ముత్తారం ఉప సర్పంచ్ అమ్ము రజిత శ్రీనివాస్, ముత్తారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, గాదం శ్రీనివాస్ తదితరులున్నారు.

## మైనర్ ఆక్సిడెంట్ డ్రైవర్లకు కౌన్సిలింగ్

మంథని ప్రభాతవార్త;



రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా మంగళవారం మంథని డిపో లో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మైనర్ యాక్సిడెంట్ డ్రైవర్లకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా గతంలో జరిగిన మైనర్ యాక్సిడెంట్లను తిరిగి పునరావృతం కాకుండా డ్రైవర్లు జాగ్రత్త తో బస్సు నడపాలని ప్రమాద రైతు డిపోగా మంథని ఉంచాలని ఆయన సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలికలు పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత పైన వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, మెకానికల్ డిప్యూటీ సూపరిండెంట్ ఇక్బాల్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ రెడ్డి తో పాటు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కార్యవర్గం ఎన్నిక

మంథని ప్రభాతవార్త;



బీసీ సంక్షేమ సంఘం మంథని మున్సిపల్ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ లు మంగళవారం నియమించారు. మంథని మున్సిపల్ అధ్యక్షుడిగా గంగాపురి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం నాయకుడు బత్తుల సత్యనారాయణ ను, ప్రధాన కార్యదర్శిగా స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు మోదుంపురం విజయ్ కుమార్ లను వారు నియమించి నియామక పత్రాలను అందజేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బిసి కులాలన్నిటిని ఐక్యం చేసి బీసీ సంక్షేమ సంఘం పటిష్టతకు కృషి చేయాలని వారు సూచించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఇంతకు ముందు వీరు కుల సంఘాలకు చేసిన సేవలను గుర్తించి వీరిని నియమించడం జరిగిందని వారు పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి నూతన కమిటీని సమావేశం నిర్వహించి ప్రకటిస్తామన్నారు. ఈ సందర్భంగా బత్తుల సత్యనారాయణ, మోదుంపురం విజయ్ కుమార్ లు మాట్లాడుతూ బీసీ కులాలన్నిటిని సంఘటితం చేసేందుకు ప్రయత్నం చేస్తామని, సంఘం ఆదేశాలను తూచా తప్పక పాటిస్తామని వారు హామీ ఇచ్చారు, తమను నియమించిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలు కుల సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతాంగానికి సాగునీరు అందించేందుకు మంత్రి కృషి

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



రైతాంగానికి సాగునీరు అందించేందుకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు కృషి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని కొత్త మాటు చెరువుకు శ్రీపాద ఎల్లంపల్లి నుంచి కెనాల్ ద్వారా సాగునీరు రావడం లేదని ఇటీవల మంత్రికి శ్రీధర్బాబు గ్రామానికి వచ్చిన సందర్భంగా ప్రజలు విన్నవించారు. దీనిపై మంత్రి కాంగ్రెస్ నాయకులను ఆదేశించగా, కాంగ్రెస్ నాయకులు మంగళవారం కెనాల్ను, చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ కొత్త మాటు చెరువుకు సాగునీరు అందకపోవడానికి గల కారణాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లి, సమస్యలను పరిష్కరించి, అడవీ శ్రీరాంపూర్ రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజీద్ పాషా, సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్, ఉప సర్పంచ్ అనవేన హరిత తిరుపతి, వార్డు సభ్యులు లక్కం లక్ష్మీ ప్రభాకర్, సాదా స్వామి, వీరగోని అజయ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశిని రాజేశం తదితరులున్నారు.

# ఉప ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చే బుధవారం నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించడానికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రానున్నందున మంత్రి లక్ష్మణ్ కుమార్ మంగళవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,వివిధ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై ఆదేశాలను జారీ చేశారు.సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని



ఆదేశించారు.సభలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చూడాలని పోలీసులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడ్, ఆర్డీవో మధుసూదన్,తాహాసిల్దార్ శ్రీనివాస్,మున్సిపల్.కమీషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిబిరాజుపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



పశుసంవర్ధక మరియు శాఖ పశు గణన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా మండలంలోని బిబిరాజ్పల్లి లో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఒర్నగటి తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు గనుల అభివృద్ధి సంస్థ నరసయ్య మాట్లాడుతూ శీతాకాలంలో పశువులు ఎదకు వస్తాయని పశు వైద్య సిబ్బంది లేదా గోపాల మిత్రులచే కృత్రిమ గర్భధారణ చేయించుకుంటే మేలు జాతి రకపు దూడలు జన్మిస్తాయని అట్టి దూడలకు 15 రోజుల నుండి నట్టల నివారణ మందును త్రాగించాలని తద్వారా దూడలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. పాడి రైతులు పశుసంతతి పెంచుకోవడం కోసం పశువులకు గర్భకోశ చికిత్స చేయించాలని పెద్దకురాని పశువులకు తగిన మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ రవీందర్, అశోక్, ఉప సర్పంచ్ సరసాని సంధ్యారాణి, పశు వైద్య సిబ్బంది రాజశ్రీ, నిశాంత్, నరసయ్య, గోపాల మిత్రులు శ్రీకాంత్, రవీందర్, మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రాణం

### చేయూతనిచ్చిన నాంపల్లి సంపత్ కుమార్

### గ్రామ ప్రతినిధుల సమక్షంలో వీల్ చైర్ అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త:**అనారోగ్యంతో బాధపడుతున్న డీలర్ కారంగుల



లక్షి ్మ భర్త మహేష్ కి నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ బాసటగా నిలిచింది.ఈ మేరకు మంగళవారం తేలుకుంట గ్రామ ప్రజల సమక్షంలో ఫౌండేషన్ తరపున సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ స్వయంగా వీల్ చైర్‌ను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ పట్ల పలువురు ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,గ్రామ పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యలపై నిర్మాణాత్మక సమావేశం

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**




సింగరేణి ఆర్జీ 2లో కార్మికులు, కార్మిక కాలనీల్లో వారు కార్మిక కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై జిఎం బండి వెంకటయ్య అధ్యక్షతన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో నిర్మాణాత్మక సమావేశం మంగళవారం జరిగింది. యూనియన్ నాయకులు డివిజన్‌లోని వకీల్ పల్లి, ఓసిపి 3, వర్క్ షాప్, స్టోర్, సిహెచ్‌పిలోని మొత్తం 10 అంశాలకు సంబంధించిన సమస్యలపై జిఎం, అధికారుల !!దష్టికి నాయకులు తీసుకెళ్లారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం ఎఐటియూసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, ఎజిఎం ఈఅండఎం సుజన్ మెహ్రా, డిజిఎం ఐఈ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, డిజిఎం వర్క్ షాప్ రాంరెడ్డి, వకీలుపల్లి ఏజెంట్ నెహ్రూ, డిజిఎం ఫైనాన్స్ రాంచంద్ర, డిజిఎం సివిల్ బాలరాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిజిఎం ఏరియా స్టోర్ సదానందం, ఎస్టేట్ ఆఫీసర్ సునీత, ఐటి మేనెజర్ అశ్విని, డివై పిఎం పర్సనల్ వేణుగోపాల్, వంశీధర్, నాయకులు అన్నారావు, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ శాంసన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆవుల రవికుమార్, మామిడి మహేందర్ తదితరులున్నారు.

## సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం పెద్దపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్‌గా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాల భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. ఇరుగురాల భాగ్యలక్ష్మిని మంగళవారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో పూలే బొకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఇరుగురాల వెంకటి, రాష్ట్ర అధ్యక్షులు కుక్క చంద్రమోళి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కల్లపల్లి నర్సింగరావు, ఇరువురాల తిరుపతి, ఇరుగురాల రాజమల్లు, ఇరుగురాళ్ల శ్యాము, ఇరుగురాల పోశం, ఇరువురాల రవి, తిరుపతి, శంకరమ్మ, రాధమ్మ తదితరులున్నారు.

## భక్తులను ఆకట్టుకున్న శివ పురాణ ప్రవచనం

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రం గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శివ మహా పురాణ ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.భాగవత సప్తాహ ప్రవచన కర్త,అభినవ శుక, భాగవత భాస్కర బిరుదాంకితులు బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మచే శ్రీ శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం జగిత్యాలలో మంగళవారం ఘనంగా ప్రారంభమై ఈనెల 28 వరకు కొనసాగనున్నది.గుట్టపై రాజేశ్వర స్వామిని దర్శించుకున్న భాస్కర శర్మ ప్రత్యేక పూజలు చేసి, వ్యాస పీఠం ముందు ఆశీనులై భక్తులకు శివ పురాణంలోని అనేక ఘట్టాలను అత్యద్భుతంగా వివరిస్తుంటే శ్రోతలు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా భాస్కర శర్మ ప్రవచిస్తూ.... ప్రతి ఒక్కరు శివమహా పురాణం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.శివుడు అభిషేక ప్రియుడని చెబుతూ శివ మహాపురాణం గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గుంటి జగదీశ్వర్, కార్యక్రమ నిర్వాహకులు నరేందుల అమర్, ఊటూరి భాస్కర్, ఊటూరి లక్ష్మీ ్మనరసింహారావు, ఊటూరి వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## బిఆర్ఎస్ పార్టీ మండల సర్పంచ్ల ఫోరం ఎన్నిక

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ మండల సర్పంచ్‌ల ఫోరంను మంగళవారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా ఉప్పులంచ భవాని లక్ష్మణ్ (ఆరవెల్లి ),ఉపాధ్యక్షులుగా కుంటాల వనజ శ్రీనివాస్ (నంచర్ల),ప్రధాన కార్యదర్శి రాచకొండ ఆనంద్ కుమార్ (కీచులాటపల్లి),కార్యవర్గ సభ్యులుగా కాశెట్టి వీరేశం (లింగాపూర్), ఎల్కటూరి రవి ( ల్యాగలమర్రి), ఆసంపెల్లి రజిత రమణాకర్(నామపూర్),సలహాదారుగా నామ సురేందర్ రావు (దీకొండ) కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, బాలసాని శ్రీనివాస్, కొత్తపెల్లి తిరుపతి, గంగాధర్ ఉపసర్పంచులు గోలి సంజీవరెడ్డి, కస్తూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీలు ప్రారంభించిన సర్పంచ్

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని బతికపల్లి గ్రామంలో సర్పంచ్ ముంజ మహేశ్వరీ మధుకర్ గౌడ్ సీఎం కప్ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేశ్వరీ మాట్లాడుతూ గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు దోహదపడతాయని అన్నారు. ఈ క్రీడలు ఆరోగ్యం, క్రమశిక్షణ,ఐక్యతను కూడా పెంపొందిస్తాయని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి పద్మ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు రమేష్, యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడ పోటీల్లో రాణించిన మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థినిలు

**ధర్మపురి, ప్రభాతవార్త:**

సిఎం కప్‌లో బాగంగా ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంనంలో మంగళవారం నిర్వహించిన గ్రామపంచాయతీ లెవెల్ క్రీడా పోటీల్లో ధర్మపురికి చెందిన మైనారిటీ బాలికల పాఠశాల విద్యార్థినులు పలు క్రీడల్లో రాణించారు.కబడ్డీలో పి. సహస్ర,,జి.శ్రీజ, ఖో ఖో లో ప్రేమన్విత,శ్రీవర్షిని,ప్రణీత లు ,లాంగ్ జంప్ లో సధుల్లి ,రన్నింగ్ లో అక్షర, సధుల్లి లు ప్రతిబ కనబరిచి మండల్ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. జ్యోతి, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# డిప్యూటీ సీఎం భట్టి పాల్గొనే సభ ఏర్పాట్ల పరిశీలించిన మంత్రి

**అన్ని సదుపాయాలు కల్పించాలి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అన్ని సదుపాయాలు కల్పించాలనీ జగిత్యాల జిల్లా ధర్మపురి లో జరగనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సభకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా పోలీస్ అధికారి అశోక్ లతో కలిసి సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపైసంబంధిత అధికారులతో పరిశీలించారు. సభా వేదిక, విద్యుత్, ఇతర ఏర్పాట్లుపటిష్టంగా చేయాలని సూచించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, నీడ సదుపాయాలుతగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొనిభద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాలని పోలీసు అధికారులకు సూచనలు చేశారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్



నియంత్రణపైప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనిసంబంధిత శాఖలను ఆదేశించారు. సభను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలనిఅధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు తగిన విధంగాఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎమ్మార్వో, ఎంపిడివో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# హోరా హోరీకి సిద్ధం

**పాత,కొత్తల కలయికలు ⬟మారనున్న సమీకరణలు**

**గెలుపు గుర్రలకై వేట ⬟ వారసులు రంగంలోకి..?**

**అభ్యంతరాలు తీరేనా...?**

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:




మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ కరీంనగర్ నగరంలో రాజకీయ రణరంగం మొద లైంది.... నేడు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉండడంతో ప్రధాన పార్టీల నాయకులు, రెబల్ అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు వారి, వారి వ్యూహాలకు పదును పెడుతన్నట్లు సమాచారం..మారిన డివిజన్లు, ఎక్కడికక్కడే నేటికి ఉన్నటువంటి అభ్యంతరాలు..ఎవరికి తెలియని డివిజన్లకు సంబంధం లేని ఓట్లు ఎవరికి లాభమో, ఎవరికి నష్టమో అనేది ఎన్నికల ఫలితాల అనంతరం తెలుస్తుందనే చెప్పుకోవచ్చు. అభివృద్ధిలో దూసుకుపోతున్న నగర పీఠం రిజర్వేషన్ బీసీలకు రిజర్వ్ కావడంతో ఈసారి పోటీ అనూహ్యంగా ఉండబోతుందనేది చర్చ నగర ప్రజల్లో కొనసాగుతుంది.. పాత,కొత్తల కలయిక: కొత్తగా కార్పొరేషన్ పరిధి విస్తరించడంతో ఎన్నికల కోలాహలం మరింతగా పెరిగిందని చెప్పవచ్చు. కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలపై ఆశలతో తమ డివిజన్లలో ప్రజలతో మమేకం అయిన ఆశావహులు,మాజీ నాయకులు అనుకున్న విధంగా రిజర్వేషన్లు రాకపోవడంతో బాధలో ఉన్నా, సన్నిహితులను, సతీమణులను రంగంలోకి దింపి తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నట్లు తెలుస్తోంది...అయితే ఈసారి యువకులు ఎన్నికల్లో పోటీకి సై అంటుండడంతో ఎక్కువ శాతం డివిజన్లలో పాత, కొత్త నాయకుల ప్రచార హోరులో ఎక్కడ చూసినా సందడి కనిపిస్తోంది. గతంలో పార్టీలు మారిన నాయకులు,ప్రస్తుతం మారుతున్న నాయకులు టికెట్టు కోసం ప్రదక్షిణలు చేస్తున్నట్లు సమాచారం... మారనున్న సమీకరణలు: అనుకున్న విధంగా రిజర్వేషన్లు రాకపోవడం, డివిజన్ల పునర్విభజన, కొత్త ఓటర్లతో సమీకరణాలు మారబోతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. భవిష్యత్తుపై ఆశతో వారి పరిధిలో కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు, ఆశావహులు డివిజన్ల పునర్విభజనతో సతమతమవుతున్నట్టు వినికిడి. కొత్తగా కలిసిన ఓటరు నాడీ పసిగట్టలేక ఎన్నికల ప్రచారంలో గత నాయకులు వెనుకంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సోషల్ మీడియా ప్రచారం, యువకుల మద్దతుతో యువతరం నాయకులు ముందంజలో ఉన్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. గెలుపు గుర్రలకై వేట: నాయకులు, యువ నాయకులు ఎంత మంది ప్రయత్నం చేస్తున్నా, రాజకీయ పార్టీల పెద్దలు నోటిఫికేషన్ వచ్చే వరకు వేచి చూద్దాం అనే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. నోటిఫికేషన్ వచ్చే వరకు వారి పద్ధతుల్లో సర్వేలు నిర్వహించి, సర్వే అంచనాల ప్రకారం సీట్లు కేటాయించే ఆలోచన చేస్తున్నట్టు వినికిడి. అయితే తమకే టికెట్ వస్తుందని ఆశవాహ దృక్పథంతో ముందు నుండి ప్రచారం చేసుకుంటున్న నాయకులు కూడా, పార్టీలు వెతుకుతున్న గెలుపు గుర్రాల జాబితాలో ఉన్నామా, లేదా అనే అయోమయంలో ఉన్నారని విశ్వసనీయ సమాచారం. వారసులు రంగంలోకి: తాజాగా వినిపిస్తున్న సమాచారం మేరకు గతంలో రాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకులు వారి వారసులను రంగంలోకి దింపబోతున్నట్టు సమాచారం. నోటిఫికేషన్ విడుదల కాగానే ప్రత్యక్ష రాజకీయాల్లోకి దింపి, వ్యతిరేకత లేకుండా చూసుకునే ప్రయత్నాల్లో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. అయితే వారు మాత్రమే రాజకీయ రంగంలో ఉండాలా,మేము కూడా పోటీలో ఉంటాం అంటూ అవసరమైతే రెబల్స్ గా పోటీలో నిలిచేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఇక కొన్ని ప్రాంతాల్లో టికెట్ కేటాయింపుల్లో అవకతవకలు జరిగితే పోటీకి వారు కూడా సిద్ధమని సవాల్ చేసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలుస్తుంది. అయితే వారు ఎవరు,ఏమిటి అనేది మాత్రం నోటిఫికేషన్ విడుదల అవగానే తెలుస్తుందనే చెప్పవచ్చు.. అభ్యంతరాలు తీరేనా..? నేడు దాదాపు నోటిఫికేషన్ విడుదల కానుండగా, అధికారులు మాత్రం లిఖితపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదులపై ఏమైనా చర్యలు తీసుకున్నారా లేదా అనేది రహస్యంగానే ఉంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అభ్యంతరాలను విస్మరించి నిర్వహించబోతున్న ఎన్నికలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందా లేక తగ్గుతుందా అనేది కాలమే సమాధానం చెబుతుంది. కనీసం మరికొద్ది రోజులు ఎన్నికలు వాయిదా వేసైనా, అభ్యంతరాలు పూర్తి స్థాయిలో విచారణ జరిపి, ఆతర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆశావహులు కోరుకుంటున్నారు...కొసమెరుపు ఏంటంటే ఎవరి పనుల్లో వారుంటే,పందేల రాయుళ్ల మాత్రం పండగ చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ సారి కార్పొరేషన్ ఎన్నికలు పోటాపోటీగా ఉండబోతున్నాయని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.. ఇదే అదనుగా భావించిన కొందరు ఏ పార్టీ గెలుస్తుంది అనే దానిపై లక్షల్లో నుండి కోట్లలో పందాలు నిర్వహిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. పార్టీ గెలుపుతో పాటు,అభ్యర్థుల వారిగా కూడా పందాలు నిర్వహిస్తుండడం గమనార్హం

## ప్రజలలో విశ్వాసం కల్పించేలా పని తీరు ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరుపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించేలా మన పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో డ్యూటీ టైం లో డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఫీడ్ బ్యాక్ అందుతుందని, ప్రతి డిపార్ట్మెంట్ పరిధిలో వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావడంతో పాటు డ్యూటీ టైం లో తప్పనిసరిగా డాక్టర్లు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు ఏ విభాగంలో తగ్గుతున్నాయో గమనించి రెగ్యులర్ గా రివ్యూ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు బాగా చూస్తారు అనే నమ్మకం సాధించాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది, వైద్యుల సెలవులను క్రమ పద్ధతులు వినియోగించుకోవాలని, అందరికి ఒకేసారి సెలవు మంజూరు చేయవద్దని అన్నారు. మన ఆసుపత్రిలో నర్సింగ్ , పారా మెడికల్, సెక్యూరిటీ సిబ్బంది రోగులు, రోగి సహాయకులతో వ్యవహరించే తీరు మర్యాదపూర్వకంగా ఉండాలని అన్నారు.



గోదావరిఖని జనరల్ ఆసుపత్రి వద్ద వైద్య పరీక్షలు అక్కడే నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు సమకూర్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ గోదావరిఖని ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్,ఆరంఓ కృప బాయ్,డాక్టర్ రాజు,డాక్టర్ అరుణ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండోతో బాలికలకు ఆత్మరక్షణ

**అబ్బురపరిచిన బాలికల విన్యాసాలు**

**సుద్దాలలో బెల్ట్, సర్టిఫికెట్ల ప్రధానోత్సవం**

**పభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:








మహిళలు బాలికలకు పై జరుగుతున్న అఘాత్యాల బారి నుండి కాపాడుకునేందుకు రక్షణగా తైక్వాండో దోహదపడుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని శ్రీ రుషి వాణి విద్యానికేతన్ పాఠశాలలో సన్ రైజ్ తైక్వాండో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 50 మంది విద్యార్థులకు బెల్ట్ ప్రధాన మహోత్సవానికి ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలికలు ఆత్మరక్షణ కోసమని తల్లిదండ్రులు తైక్వాండో నేర్పించడం శుభ పరిణామం అన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మహిళలు, బాలికలు అన్ని రంగాల్లో రాణించేందుకు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ విద్యను నేర్పించేందుకు పథకాన్ని నిర్వహించడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు సీఎం కప్ ద్వారా 40 ఆటలను రాష్ట్రవ్యాప్తంగా ఆడించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. బాలికలు చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయని, మరింతగా తైక్వాండోలో ఉన్నత స్థాయికి ఎదిగి ఒలంపిక్స్ లో మెడల్స్ రసాధించాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి బాలికల్లో ఆత్మస్థైర్యం నింపుతున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అబ్బురపరిచిన విన్యాసాలు.. తైక్వాండో బెల్టు ప్రధానోత్సవం సందర్భంగా బాలికలు చేసిన విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి. బాలికలు తలపై గొంతుపై నుదుటిపై లైట్ ట్యూబ్స్ తో పగలగొట్టడం, పుట్టపై బండరాలను సుత్తితో పగలగొట్టడం, నిప్పుతో ఉన్న టైల్స్ ను చేతితో పగలగొట్టడం, రెండు కర్రలను తిప్పడం, నాంచాక తిప్పడం లాంటి విన్యాసాలు అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, తైక్వాండో రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్, పాఠశాల కరస్పాండెంట్ స్వామి దాస్, ఏఎంసి చైర్మన్ ఎల్లయ్య, సన్ రైజ్ తైక్వాండో కోచ్ మంగళగిరి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీరెడ్డి సంజీవ్, నాయకులు ఎర్రవెల్లి నాగరాజు కచ్చకాయల బాలరాజు, రమేష్,వార్డు సభ్యులు, కుంపు అసిస్టెంట్ గ్రాండ్ మాస్టర్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్, తైక్వాండో కోచ్ లు విజయసింహచారి, సంతోష్, నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన మల్లారెడ్డిపేట సర్పంచ్

గంభీరావుపేట,ప్రభాతవార్త



:గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో సర్పంచ్ మహేష్ యాదవ్ తో పాటు ఉపసర్పంచ్ బాబు పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కొన్ని సమస్యలు ఉన్నట్లు అధికారంలో ఉన్న పార్టీకి వెన్నంటి ఉంటేనే గ్రామాభివృద్ధి జరుగుతుందని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పార్టీలో చేరినట్లు ప్రకటించారు. అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీల తోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తో పాటు కొంతమంది వార్డు సభ్యులు పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎంతో ప్రాచీనమైన మల్లారెడ్డిపేట ఆలయ అభివృద్ధి, గ్రామంలోని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని కేకే ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, రాష్ట్ర బీసీ సంఘం అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ ఆత్మీయ సమ్మేళనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ లో మంగళవారం నిర్వహించిన మాదిగ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. మండల మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన మండలంలోని సర్పంచ్ లు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాదిగ ఐక్యవేదిక మండల కన్వీనర్ గ్యార దేవరాజు, అంబేద్కర్ సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు ఇరిగి బాను లతోపాటు వివిధ గ్రామాలకు చెందిన పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం.సర్పంచ్ ప్రేమ్.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ గుండు ప్రేమ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొట్ల ఎల్లయ్య యాదవ్,ఫీల్డ్ ఆఫీసర్ గాలి పెల్లి తిరుపతి,ఉపాధి హామీ కార్మికులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు.ప్రజారోగ్య పరిరక్షణే ప్రజా ప్రభుత్వం తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత రికార్డు స్థాయిలో సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను పంపిణీ చేశామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన గేదకు నష్టపరిహారం.



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన పాడి గేదకు సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సెస్ సంస్థ తరపున 40 వేల రూపాయల నష్టపరిహార చెక్కును రైతు బూడిది నరసయ్యకు అందించారు.ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ కరెంట్ షాక్ తో గేదె మృతి చెంది నష్టపోయిన బాధిత రైతును సెస్ తరుపున ఆదుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ గోపీనాథ్,ఏఈ మధుకర్, జె ఏ ఓ రవి,రైతు తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి కార్యాలయం పై జెండా ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షులుగా నితిన్ నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం పై మంగళవారం పార్టీ జెండా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నవీన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ జనతా పార్టీకి 'సంఘటన్ పర్వ్' కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదు !! అది ప్రజాస్వామ్యానికి ఒక మహోత్సవం అన్నారు.

## ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

సూర్యాపేట, జనవరి 20, ప్రభాతవార్త

:జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలి, పోక్సో కేసుల్లో, మహిళా సంబంధ కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి. పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపినారు.రోడ్డు భద్రత పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ముందుకెళ్లాలి అని అధికారులకు సూచనలు చేశారు. ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రయాణ సమయంలో సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. తప్పుడు మార్గంలో ప్రయాణం చేయొద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించవద్దని హెచ్చరించారు.ఈ సమావేశం నందు జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, ఇన్స్పెక్టర్లు నాగేశ్వరరావు, రాజశేఖర్, వెంకటయ్య, ఐటి కోర్ సిబ్బంది, డిసిఆర్బి సిబ్బంది ఉన్నారు.

## నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రులు

సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్





సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ వస్తున్నారని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమావేశంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి మాట్లాడుతూ యుఐడిఎఫ్ నిధులు 18 కోట్ల70 లక్షలతో వరద కాలువ శాశ్వత పరిష్కారం అభివృద్ధి పనులు హ్యాండ్లూమ్ టెక్స్టైల్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సిరిసిల్ల నేత కార్మికులకు గత ప్రభుత్వం బకాయి 300 కోట్లను ప్రజా ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు, ఎల్లే లక్ష్మీనారాయణ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం చేస్తుండగా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన వికలాంగులు ట్రై సైకిల్ లు కావాలని అడుగగా గెలిచిన వెంటనే ఇప్పిస్తానని మాట ఇచ్చి మంగళవారం వికలాంగులకు సర్పంచ్ గడ్డం రవన మధుకర్ ట్రై సైకిల్ లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం రవన చోటు మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లి వృద్ధ వికలాంగులకు ట్రై సైకిళ్ల అందివ్వడం జరిగిందన్నారు.అడగగానే ట్రై సైకిల్ లు ఇప్పించిన ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి లకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ శ్రీకాంత్,వార్డు సభ్యులు మాందాటి శారద,కొండ భరత్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపల్లి శ్యామ్,బల్ల లక్ష్మీపతి,వడ్డేపల్లి రాజు,మాటేటి రాజు,మామిడాల రమేష్,బండారి కిషన్,భోగ రంగయ్య,అంబటి అంజయ్య,దూడం సంపత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## బి ఆర్ ఎస్ పార్టీ దిమ్మెలు కూల గొట్టండి అనే ముఖ్య మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.

తుంగతుర్తి, జనవరి 20.ప్రభాత వార్త.

పరమైన హోదా లో ఉన్న ముఖ్య మంత్రి ప్రతిపక్ష పార్టీ బి.ఆర్.ఎస్ దిమ్మెలను కూల్చాలని అని మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూప్రజాస్వామ్యం లో ఉన్న పార్టీ లకు అన్ని హక్కులు సమానంగానే ఉంటాయని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగే విధంగా పార్టీ దిమ్మెలను కూల్చాలని చెప్పడం ప్రాజాస్వామ్య విరుద్ధమని అన్నారు.గత పదేళ్లలో ఏ ఒక్కనాడైనా కెసిఆర్ ఈ విధంగా మాట్లాడితే మీ పార్టీ ఉండేదా అన్నారు.మానుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లానాయకులు గుండగాని రాములు గౌడ్,మండల నాయకులు గుండగాని దుర్గయ్య ,గోపగాని రమేష్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,గొపగాని వెంకన్న, నల్లబెల్లి వెంకన్న ,కిరణ్ పాల్గొన్నారు.

# సింగరేణి టెండర్లలో భారీ దోపిడీ

సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ పేరుతో కుస్రీబీఐ దర్యాప్తు చేయాలి

మిరియాల రాజిరెడ్డి డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో కాంగ్రెస్ పెద్దలు కొత్త కొత్త అక్రమాలకు పాల్పడుతూ సంస్థను దోచుకుంటున్నారని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సింగరేణి టెండర్లలో జరిగిన అక్రమాలపై స్పందిస్తూ ఆయన ఈ మేరకు ఘాటు వ్యాఖ్యలు చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు లాభం చేకూర్చేందుకే టెండర్ల రూపకల్పన జరిగిందని విమర్శించారు.

### మీడియా సమావేశమే సాక్ష్యం

డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశమే కాంగ్రెస్ పెద్దల కుట్రలకు ప్రత్యక్ష సాక్ష ్యమని మిరియాల రాజిరెడ్డి అన్నారు. సీఎం బంధువుకు చెందిన కంపెనీ, డిప్యూటీ సీఎం అనుచరులు, మరో మంత్రి అనుబంధ సంస్థలకు టెండర్లు దక్కేలా 'సైట్ విజిటింగ్ సర్టిఫికెట్' అనే కొత్త విధానానికి తెరలేపారని ఆరోపించారు. ఇది పూర్తిగా సింగరేణిని దోచుకునేందుకే రూపొందించిన పథకమని తెలిపారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజాబాట

ఏడిఈ వెంకటరమణ



**రామగిరి, ప్రభాతవార్త:** గ్రామాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మంథని ఏడిఈ వెంకటరమణ అన్నారు. మంగళవారం రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో లోల్టేజ్ సమస్యలు, లూప్ లైన్లు, విరిగిన విద్యుత్ స్తంభాలు, అవసరం మైనచోట నూతన విద్యుత్ స్తంభాలు వేయడం వంటి సమస్యలను గుర్తించడం జరిగిందని, త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా, అలాగే నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మేకల సునీత శ్రీశైలం, లైన్మెన్ రమేష్, అసిస్టెంట్ లైన్మెన్లు, శ్రీనివాస్, అంజి, చారి తదితరున్నారు.

# సమ్మక్క జాతరకు బీటీ రోడ్డు వేసిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం.

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని కొలనూరు సమ్మక్క సారలమ్మ జాతరకు రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న భక్తుల సౌకర్యం కోసం 95 లక్షల నిధుల మంజూరుకు కృషిచేసి బీటీ రోడ్డు వేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం పాలాభిషేకం చేసిన నాయకులు మాట్లాడుతూ కొలనూరు గుట్టలలో ఎన్నో ఏళ్ల క్రితం వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతరకు మహారాష్ట్ర తో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు రావాలంటేనే రవాణా సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడేవారని రోడ్డు సౌకర్యం కోసం హామీ ఇచ్చిన మేరకు ఈ జాతర సమయంలో 95 లక్షల నిధులు కేటాయించి బీటీ రోడ్డు మంజూరు చేసి కేవలం 20 రోజులలో సమ్మక్క సారలమ్మ జాతరకు బీటీ రోడ్డు వేయించిన ఘనత మన ఎమ్మెల్యే పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత చింతకుంట విజయ రమణారావు కు దక్కుతుందని అలాగే రానున్న రోజులలో మండలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేయాలంటే మన ఎమ్మెల్యే తోనే సాధ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి స్థానిక సర్పంచ్ పల్లె కనకయ్య ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక మదనయ్య వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పూడిక తీత, పిచ్చి మొక్కల తొలగింపు

పరిశీలించిన సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:




రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పరిధిలోని 7వ వార్డు ప్రధాన రహదారిలో మంగళవారం మురికి కాలువలో పేరుకుపోయిన పూడిక తీత, పిచ్చి మొక్కల తొలగింపు పనులు జరిగాయి. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పనులను పరిశీలించారు. ఆర్ అండ్ బి రోడ్డు పక్కన కాలువలో భారీగా పిచ్చి మొక్కలు పెరిగాయని, మట్టి కూరుకొని పోయిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన సర్పంచ్ పల్లె ప్రతిమ జేసీబి ద్వారా ఈ చెత్తాచెదారం తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గంగుల సంతోష్, స్థానిక వార్డు సభ్యులు ఖండే సాహితీ పోశం, మాజీ సర్పంచ్ నాడెం లింగయ్య పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

రామగిరి, ప్రభాతవార్త:



మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల పాటు జెఇఇ మెయిన్స్, ఆన్లైన్ పరీక్ష బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రోజు రెండు సెషన్స్ 80 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారు. పరీక్షకు సంబందించిన ఏర్పాట్లు కళాశాలలో పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాన్ని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ డి.వేణు మంగళవారం సందర్శించి, పరిశీలించారు. ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్‌ను పరీక్షకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ల్యాబ్‌లను ప్రత్యక్షంగా పర్యవేక్షి ంచారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. వీరి వెంట రామగిరి తహశీల్దార్ పర్నంది సుమన్, ఆరఐ మహేష్, కళాశాల పరిపాలనాధికారి సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 27 లోపు ఆలస్య రుసుముతో 10వ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలి

పెదద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 27 లోపు ఆలస్య రుసుము తో పదవ తరగతి పరీక్ష ఫీజులు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2026 లో జరిగే పదవ తరగతి, ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్, ఫెయిల్ అయిన అభ్యర్థుల కోసం పరీక్షా ఫీజ్ ఆలస్య రుసుము 1000 రూపాయలతో కలిపి చెల్లించేందుకు జనవరి 27 వరకు మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు. మార్చి 2026లో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు నమోదు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కావడానికి అర్హులని, అందువల్ల పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కావాలనుకునే ఫెయిల్ అయిన అభ్యర్థులు రెగ్యులర్ స్ట్రీమ్ అభ్యర్థులు చివరి అవకాశాన్ని ఉపయోగించుకొని నిబంధనలు ప్రకారం అవసరమైన రసమును చెల్లించి మార్చిలో జరిగే పరీక్షకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలి

జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈ నెల 20 నుంచి జనవరి 31 వరకు దివ్యాంగులు ఉపకరణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా లోని దివ్యాంగులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వెబ్ సైట్ నందు 31 లోపు అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన దివ్యాంగులకు ఉచితముగా ఉపకరణాలు పంపిణి చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# 23న జాబ్ మేళా నిర్వహణ

జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 23 శుక్రవారం రోజున రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు 23న ఉదయం 11 గంటల కు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూం.233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

-వడ్డీ లేని రుణాలు చెక్కుల పంపిణి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు, వడ్డీ లేని రుణాల 58 లక్షల చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ చీరలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలో 9 ఏళ్లు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ అభివృద్ధిని విస్మరించారని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించిన దాఖలాలు లేవని అన్నారు. మహిళలకు బతుకమ్మ పేరుతో అందించిన చీరలను సోదరీమణులు ఏ ఒక్కరూ ధరించిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళలకు గర్వంగా తలెత్తుకునేలా ఉండే చీరలను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచారని, అడిగినవారికి కాదనకుండా రేషన్ కార్డులను అందించారని, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ తో పాటు సన్న వడ్లకు బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిధని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, తాసిల్దార్ బషీరోద్దీన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు .

# సర్కారీ వైద్యంపై నమ్మకం పెరగాలి

గోదావరిఖని జీజీహెచ్‌పై కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త:




ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు, వారిలో వ్యవస్థపై నమ్మకం కలిగేలా సిబ్బంది పనితీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ వేదికగా గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పనితీరుపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

### విధుల్లో నిరక్ష ్యం వద్దు..

ఆసుపత్రిలో ఓపీ సమయంలో కొందరు వైద్యులు అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. "వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి. ముఖ్యంగా ఓపీ వేళల్లో రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలి. ఏ విభాగంలోనైనా సేవలు తగ్గుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే సమీక్షించుకుని సరిదిద్దుకోవాలి" అని ఆదేశించారు. సెలవుల విషయంలోనూ ఒకేసారి అందరికీ మంజూరు చేయకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు.

# కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు కలెక్టర్ అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణ కోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి.ప్రశాంత్‌లకు సిఐఎసఎఫ్‌లో, రావవవేని స్వప్నకు బిఎసఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్‌గా ఉద్యోగులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రంజాన్ మాసం ఏర్పాట్లపై ఆర్డీఓ బి.గంగయ్య, సురేశ్‌లతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండలాల్లో , గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. హోటళ్లు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన ఆర్ఎంపి పిఎంపి నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల జిల్లా అర్ ఎం పి నూతన కార్యవర్గ సభ్యులు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కుసుమ శంకర్ కార్యదర్శి కంది చంద్రశేఖర్ రావు కోశాధికారి గూడ లక్ష్మీనారాయణ అధ్యక్షు లు గజంగి రాజమల్లయ్య బుదరపు జ్ఞానేశ్వర్ అధికార ప్రతినిధి బత్తుల అశోక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంద శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

విచారణకై ఎన్ ఎల్ ఎం స్కీం ఢిల్లీ బృందం రాక

జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో పర్యటన

పలు ఎన్ఎల్ఎం స్కీమ్ షెడ్లు పరిశీలన


వార్త
గురువారం 13, నవంబర్ 2025
బయటపడుతున్న ఎన్ ఎల్ ఎం స్కీం
అవినీతి
కాంగ్రెస్ అంటేనే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్ లో అవినీతి జరిగిందని 2025 నవంబర్ 11వ తేదీన వార్త తెలుగు జాతీయ దిన పత్రిక జిల్లా ఎడిషన్ లో ప్రచురించిన విషయం తెలిసిందే. దీంతో విచారణకై నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం సంబంధించిన ఆఫీసర్లు ఢిల్లీ నుండి జగిత్యాలకు వచ్చారు. ఈనెల 19 20 తేదీలలో జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం ద్వారా నిర్మిస్తున్న పలు షెడ్లను పరిశీలించారు. ఇట్టి విషయమై జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి బి ప్రకాష్ ని వివరణ కోరగా నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్ ఢిల్లీ నుండి పలువురు అధికారులు వచ్చిన విషయం వాస్తవమేనని ఈనెల 19 సోమవారం మల్యాల మండలంలోని పలు గ్రామాలలో పర్యటించిన అనంతరం మంగళవారం రోజున జగిత్యాల, ఇతర మండలంలోని పలు గ్రామాలు పర్యటించి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్ ద్వారా నిర్మిస్తున్నను షెడ్లను పరిశీలించారని, ఢిల్లీ బృందం తనిఖీలలో భాగంగా అన్ని షెడ్లను పరిశీలించి పలు వివరాలు సేకరించాలని పేర్కొన్నారు.

# పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలి

ప్రభుత్వ బడుల బలోపేతానికి టీచర్ల కృషి చేయాలి

కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ

టీచర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా

తపస్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని,రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ్యులదరూ నిర్విరామ కృషి చేయాల్సి ఉంటుందని కరీంనగర్ స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు ఎల్. రమణ అన్నారు. జగిత్యాల జిల్లా ఉపాధ్యాయ భవనంలో జిల్లా విద్యాధికారి కె రాము, తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, దంతవైద్యులు రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ రామ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు విద్యార్థుల భవితను తీర్చిదిద్దడంలో ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలోనూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలోనూ తపస్ సభ్యుల కృషి ప్రశంసనీయమన్నారు. తపస్ రాష్ట్ర అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్ మాట్లాడుతూ పిఆర్సి, డిఏల వంటి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు.టీచర్ల ఎదుర్కొంటున్నా సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు.తపస్ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనకోసం శ్రమిస్తుందని రాజశేఖర్ తెలిపారు. నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిన్పల్లి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ ముందుంటుందన్నారు. తపస్ రాష్ట్ర బాధ్యులు అయిల్నేని నరేందర్ రావు, గడ్డం మహిపాల్ రెడ్డి, భోనగిరి దేవయ్య, వీరమల్ల వెంకటరమణరావు తదితరులు ప్రశంగించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన ఎలిగేటి.రాజేంద్రప్రసాద్,మల్హార్ రావు, మహేశ్వర శర్మ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు , వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, తపస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి

ఎంపిహెచ్ఏ ఫలితాలను విడుదల చేయాలి

తెలంగాణ సెకండ్ ఏఎన్ఎం ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మధురిమ మంత్రి “అడ్లూరి“ కి వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గత 18 ఏళ్లుగా వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం ల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఉద్యోగులు మంగళవారం జగిత్యాలలో వినతిపత్రం సమర్పించారు.చాలి చాలని జీతాలతో వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మా జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు.మంగళవారం జగిత్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమతో పలువురు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ తెలంగాణ మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరిధిలో గత 13 నెలల క్రితం ఎంపిహెచ్ఏ మహిళా ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసి ఉద్యోగాలను భర్తీచేసి 6 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో సెకండ్ ఏ ఎన్ ఎం లను ఆదుకోవాలన్నారు. ఉద్యోగాల్లో ఉండి మరణించిన సెకండ్ ఏఎన్ఎంల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మధురిమ మంత్రిని కోరారు.ప్రజలకు ముఖ్యంగా గ్రామినా ప్రాంతాల్లో పనిచేస్తున్న సెకండ్ ఏ ఎన్ ఎం ల సమస్యలు పరిష్కరించాలని, అది కాంగ్రెస్ ప్రభ్నుత్వ ద్వారానే అవుతుందనే నమ్మకం ఉందని చెబుతూ ప్రభుత్వం మాపై శ్రద్ధ వహించి కోర్కెలు తీర్చాలని మధురిమ కోరారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసినవారిలో మధురిమతో పాటు రజిత భాయి, శారద, రజిత, సౌజన్య, యమున, సరోజ, శిరీష, శైలజ, జయప్రద, జ్యోతి, ఉజ్వల, శ్రవంతి, మహేశ్వరి, మధులత, ఎలిజబెత,మేరీ, సుమలత, చిలుకమ్మ తదితరులున్నారు.

# ఛాయాచిత్ర ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులుగా మహిపాల్

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండల ఛాయాచిత్ర ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులుగా తాళ్లపల్లి మైహిపాల్ ఎన్నికయ్యారు, మంగళవారం మండల కేంద్రంలో ఫోటో స్టూడియో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు,అధ్యక్షులుగా తాల్లపల్లి మహిపాల్ , ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గా బత్తుల ఉదయ్ కుమార్ , కోశాధికారిగా గుడిసె రమేష్, సలహాదారూలుగా కైర లింగయ్య, .విజయ్, తాటికొండ నరేష్, గౌరవ అధ్యక్షులుగా సురేష్, కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మహిపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఫోటో అసోసియేషన్ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఉన్న తాను ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# మహిళాశక్తి భవన నిర్మాణం కై స్థల పరిశీలన

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 20:

మొండికుంట గ్రామపంచాయతీ లో ప్రభుత్వ ఆదేశానుసారం నూతనంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో మహిళాశక్తి భవనాన్ని నిర్మించుటకు సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు.మొండికుంట గ్రామ పంచాయతీ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి స్థలాన్ని మహిళా శక్తి భవనాన్ని నిర్మించుటకు ఎంపిక చేశారు.